ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

Regd. R. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111624

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	సమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-20	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

శీతాకాలానికై
స్వెట్టర్లు, పుల్లర్లు, బ్లౌంకెట్లు
ప్రత్యేక స్టాకు వచ్చింది
పిల్లలకై అన్నిరకాల ఉన్ని అల్లికదుస్తులు కూడా లభిస్తాయి
Ichishek DRESSES
సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్: 43071

సంపుటి 7 : సంచిక 100 ★ సికిందరాబాద్ 10-1-1967 మంగళవారం ★ 6 పేజీలు : 10 పైసలు

తుంగభద్ర ఎగువ కాలువకు ప్రధాని ప్రారంభోత్సవం

హాస్పేట, జనవరి 9 (యు.ఎన్.ఐ)

తుంగభద్ర ఎగువకాలువ ప్రథమదశకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ప్రారంభోత్సవం చేసారు.

ఎగువ కాలువ ప్రారంభోత్సవంతో రాయలసీమ అనావృష్టి ప్రాంతాలకు, మైసూరు రాష్ట్రంలో కొన్ని కరువు ప్రాంతాలకు నూతన శకారంభ మవుతుంది. ఇంతవరకు బీడు భూములుగా పడున్న పొలాలను సద్వ్యాయమలం చేయడానికి ఈ కాలువ నీరు వినియోగ పడుతుంది.

కాలువ మొదటిదశ నిర్మాణానికిఇంత వరకు 13 కోట్ల రూపాయలు ఖర్చయినది. ఈ కాలువ గుండా ప్రవహించే 2300 క్యూ సెక్కుల నీటిని ఆంధ్ర మైసూరు రాష్ట్రాలు 67-33 నిష్పత్తిలో పంచుకుంటాయి.

ప్రధానిఇందిరాగాంధీ ఈసందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ వివాదాన్ని పరిష్కరిద్దామన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని అందువల్ల సమావేశంలో పాల్గొన్నందువల్ల ప్రయోజనం ఉండదని బాయికాట్ చేశామని అన్నారు.

పారుదల ప్రాజెక్టులతోపాటు భారీ ప్రాజెక్టుల అవసరం కూడా కలదని ఆమె అన్నారు.

తుంగభద్ర రిజర్వాయర్ లో నీటిని కొంతకాలం వినియోగించకుండా నిల్వ ఉంచినారనీ తిరిగి ఈవిధంగా జరుగకుండా జాగ్రత్తపడాలని ఈ సంఘటన నుండి దేశం ఒక గుణపాఠం నేర్చుకున్నదని ఇందిరాగాంధీ అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ రిజర్వాయర్ లో నీటినిల్వ పెరిగినప్పుడు అదనపునీటిని ఆంధ్రప్రదేశ్ కు మైసూరు ప్రభుత్వం స్వేచ్ఛగా సరఫరా చేస్తున్నదని చెప్పారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రాలలో కరువుసంభవించే ప్రాంతాలలో అభివృద్ధికి కేంద్రం 40కోట్ల రూపాయలు మంజూరు చేసిన దని అన్నారు.

కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె.యల్ రావు ప్రసంగిస్తూ తుంగభద్ర ప్రాజెక్టును నెరవేర్చడంతో

(మిగతా 6వ పేజీలో)

కేరళ పార్లమెంటరీ సలహా సంఘం నుండి కాంగ్రెసేతరుల వాకౌట్

త్రివేండ్రం, జనవరి 9 (యు.ఎన్ ఐ)

సమ్మె చేస్తున్న ఎన్ జి. వోల పట్ల కేరళ ప్రభుత్వం వైఖరిపట్ల నిరసనగా కేరళ వ్యవహారాల పార్లమెంటరీ సలహా సంఘ సమావేశం నుండి కాంగ్రెసేతర పక్షాలు నేడు వాకౌట్ చేసారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమాన కరువుభత్యం ఇవ్వాలనికోరుతూ గత శుక్రవారం నుండి నిరవధికసమ్మె ప్రారంభించిన ఎన్.జి.వోల కోర్కెల పరిశీలనకు ఏకసభ్య కమిషన్ నియమిస్తామని కేంద్ర హోమ్ మంత్రి చవాన్ ప్రకటించిన వెంటనే వీరు ఈ వాకౌట్ చేశారు.

రెవెల్యూషనరీ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. శ్రీకంఠన్ నాయర్, ముస్లిం లీగ్ నాయకుడు శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా విలేకరులతో మాట్లాడుతూ

(మిగతా 6వ పేజీలో)

గోవధ నిషేధంపై కేంద్ర ఆర్డినెన్స్ సాధ్యం కాదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ)

రాష్ట్రాలజాబితాలోగల వివయంపై రాజ్యాంగరీత్యా కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయలేదని కేంద్ర హోమ్ శాఖ ప్రతినిధి నేడు వివరించారు గోవధను నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేయాలన్న కోరికపై వ్యాఖ్యానిస్తూ, రాజ్యాంగంలో ఈ విషయాన్ని రాష్ట్రాల జాబితాలో చేర్చారని ఆయన అన్నారు.

రాజ్యాంగం 48వ ఆర్టికల్ లోని ఆదేశ సూత్రాలలో గోవుపుగల ప్రత్యేక స్థానాన్ని గుర్తించారనీ, ఇతర ఆదేశ

(మిగతా 6వ పేజీలో)

ప్రభుదత్త బ్రహ్మచారి ఆరోగ్యస్థితి మరింత దిగజారినట్టు వెల్లడి

ఆగ్రా, జనవరి 9 (పి.టి ఐ)

గోరక్షా మహాభియాన సమితి అధ్యక్షులు శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి పరిస్థితి నిన్న సాయంత్రం నుండి మరింత దిగజారినది.

నిన్న సాయంత్రం నుండి ఆయనకు అనేక పర్యాయాలు స్పృహతప్పిపోయిన దని. మథురు నుండి సమాచారం అందినది.

ప్రజలు ఆయన దర్శనం చేసుకోవడానికై తెరచి ఉంచిన కిటికీని నిన్న మూసివేసారు.

వెంటనే దీక్ష విరమించక పోతే ప్రమాదమని

జగద్గురువుకు డాక్టర్ల లహా

పూరీ, జనవరి 9 (పి.టి.ఐ.

శ్రీ శంకరాచార్య వెంటనే నిరాహార దీక్షను విరమించాలని ఆయనను పరీక్షించిన డాక్టర్లు నేడు గట్టిగాసలహా ఇచ్చారు. అయితే ఆయన వారి సలహాను పాటించలేదు. పూరీ పీఠాధిపతి శ్రీ శంకరాచార్య గోవధనుని నిషేధించాలని కోరుతూ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 61 రోజులయింది.

శ్రీ శంకరాచార్యను నేడు పరీక్షించిన పూరీ సివిల్ సర్జన్ డాక్టర్ పి.వి రామారావు, మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ ఎస్. ఎన్. శతపథి చేసిన ప్రత్యేక వైద్య ప్రకటనలో శ్రీ శంకరాచార్య నిరాహార దీక్షను కొనసాగించినట్టయితే ఆయన ఆరోగ్యస్థితి విషమంలోనైనా విషమించవచ్చును శరీరంలోని ప్రధానాంగాలు తిరిగి కోలుకోవడానికి వీలులేకుండా

(మిగతా 6వ పేజీలో)

చైనాలో అంతర్యుద్ధం చెలరేగుతున్న సూచన

టోక్యో, జనవరి 9 (రాయిటర్)

చైనాలో అంతర్యుద్ధం చెలరేగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

మావో సేటుంగ్ ప్రారంభించిన "సాంస్కృతిక విప్లవం" కొత్త మలుపు తిరిగిందని పీపుల్స్ డెయిలీ పత్రిక నేడు వ్రాసింది.

పెకింగ్ లోను, షాంఘైలోను ఉత్పత్తి కార్యక్రమాలను, కమ్యూనికేషన్లను విచ్ఛిన్న పరచడానికై మావో సేటుంగ్ శత్రువర్గానికిచెందినవారు యత్నిస్తున్నారని చైనా రేడియో కేంద్రాలు ప్రకటించాయి

పీపుల్స్ డెయిలీ ప్రచురించిన వ్యాఖ్యలను పెకింగ్ రేడియో ప్రసారం చేసింది. షాంఘై నగరంలో సమ్మె ప్రారంభమైనదనీ, ఈ పోకడలు ఆ ఒక్క నగరంలో మాత్రమే కాక దేశమంతటా కనిపిస్తున్నాయని ఆ వార్తలో చెప్పారు.

షాంఘై నగరానికి నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాలను నిలిపివేయడానికి మావో వ్యతిరేకులైన "బూర్జువా వర్గాలు ప్రయత్నించారని ట్రాఫిక్ కు కూడా అంతరాయంకలిగిందనీ. పెకింగ్ రేడియో ప్రకటించినది.

సాంస్కృతిక విప్లవ పేరిట మావో అభిమానులు సాగిస్తున్న ఉద్యమానికి పాతికూల్యం గురించి చైనానుండి అధికారికంగా ఏదైనా సమాచారం వెలువడటం ఇదే ప్రథమం.

పెకింగ్ లోని ఒక ఫ్యాక్టరీలో నేడు కొట్లాటలు జరిగినట్టు చైనాలోనున్న జపాన్ విలేఖరులు వార్తలు పంపారు. హాన్ కింగ్ లో జరిగిన కొట్లాటలో 40 మంది మరణించినట్టు చెప్పుకొంటున్నారని 500మంది గాయపడ్డారనీ వారు వార్తలు పంపారు

మావోకు వ్యతిరేకంగా పోరాటం

చైనాలో అధికారంకోసం జరుగుతున్న సంఘర్షణ మావోసేటుంగ్ కు వ్యతిరేకంగా పరిణమించవచ్చునని జపాన్ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

ఆయన ప్రారంభించిన రెడ్ గార్డుల ఉద్యమాన్ని రాష్ట్రంలో ప్రజలు కృతనిశ్చయంతో ప్రతిఘటిస్తున్నారనీ, చాలా

(మిగతా 6వ పేజీలో)

ఆందోళనలు జనరల్ ఎన్నికలకు ఆటంకం కాజాలవు

కేంద్ర హోమ్‌శాఖ మంత్రి చవాన్ ప్రకటన

త్రివేండ్రం జనవరి 9 (ఏటిఐ)

దేశంలో ప్రస్తుతం నడుస్తున్న వివిధ ఉద్యమాలు ఆందోళనలు జనరల్ ఎన్నికలకు అంతరాయం కల్పించగలవని తాను భావించడం లేదనీ అయితే గోవధ నిషేధోద్యమం బీహారులో విద్యార్థుల అలజడి వలన ఉత్పన్నమైన ఆందోళనా వాతావరణం ప్రతి పౌరునికీ ప్రధానంగా ఆందోళన కరంగా ఉంటుందనీ కేంద్ర హోమ్‌శాఖ మంత్రి శ్రీ వై. బి చవాన్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు. ఈ సమస్యలను జాతీయ దృష్టితో పరిశీలించాలి. ఇది ప్రతి వారికీ సవాల్ వంటిది ఏటి పరిష్కారానికై ప్రతి పౌరుడూ నిర్మాణాత్మకంగా కృషి చేయాలి అని ఆయన అన్నారు.

"ద్రావిడం." నిక్కిస్తాన్ ఏర్పాటు చేయాలన్న కోరికల గురించి చెబుతూ ప్రస్తుత పరిమార్పులు ఇలాగే ఉండాలని ఆయన అన్నారు.

మీ బావికి అనువైన అయిలు ఇంజను పంపుసెట్టును ఆధునిక పద్ధతిలో నిర్మింపబడిన మన్నికగల యీ దిగువ ఇంజనులను ఎన్నుకొని తక్కువ వ్యయముతో ఎక్కువ ఆదాయముపొంది మీ వ్యవసాయాన్ని పెంపొందించండి.


మాస్టర్ 6 BHP 650 RPM


యం. కె. 6/7 BHP 550 RPM


యూనివర్సల్ 5 BHP 1500 RPM


యం. కె. 5 BHP 1500 RPM

ఈ ఇంజనులు తక్కువ సప్లయి నిమిత్తం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరుచే ఆమోదించబడినవి.

•

విడి భాగములు ఎల్లప్పుడు లభించును.


యూనివర్సల్ 6 BHP 650 RPM
ప్రత్యేకమైన క్రోమియం లైనర్ తో నిర్మింపబడినది.

వివరములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు :

ది అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెని

4 & 5 దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3

తంతి : AGRIENGCO ఫోన్ : 74779

(S.R.P.)

పంచాంగం

మంగళవారం, జనవరి 10

స్వస్తిశ్రీ చాంద్రమాన పరాభవ నామసంవత్సర మార్గశిర అమావాస్య రాత్రి గం 11-36 నిలవరకు, తదుపరి పుష్య శుక్లపాడ్యమి, పూర్వాషాఢ రాత్రి గం 12-08 నిలవరకు. తర్వాత ఉత్తరాషాఢ వర్జ్యం ఉదయం గం 9-22 నిల నుండి గం 11-00 నిలవరకు.

దినమంతయు, సర్వసాధారణముగా అశుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, స్పెక్యులేషన్‌కూ గృహావసతియందు మార్పులకూ వ్యాపార ఒప్పందములకూ, బిల్లువైన వస్తువుల కొనుగోలునకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, శుభము కాదు.

మధ్యాహ్న సాయంసమయములు; బహిరంగసభలకూ, వ్యాపారసంబంధ విషయములకూ, సంగీత నాటక, చలన చిత్రరంగ సంబంధ విషయములకూ, స్పెక్యులేషన్‌కూ, ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ శుభము కాదు.

వ్యాపార రంగం:- వెండి నూనెలు. నూనెగింజలు యథాతథముగా నుండును. బంగారము ప్రత్తి, జనపనార, స్టాకులు, షేర్లు ధర తగ్గును.

యథార్థాన్ని ముఖాముఖి ఎదుర్కొనక పోతే
ఒకనాడది వెనుకనుండి వెన్నుపోటు పొడుస్తుంది
—ఆంగసామెత

ఆంధ్రభూమి

మంగళవారం, 10 జనవరి 67

గోధూళివేళ కోలాహలం

జనానీకానికి నేడు ఎన్నో బాధలున్నాయి వాటిని సాంఘికమనీ, వైయక్తికమనీ విభజించే రేఖ నేడు సూక్ష్మాతిసూక్ష్మంగా తయారై, కుమ్మించి-"అస్తినాస్తి" అనే విచికిత్స స్థాయికి వచ్చింది. సాంఘిక జీవనంలో బాధలనేవి, లేదా సమస్యలనేవి ఎల్లప్పుడూ ఉంటాయి. "రామరాజ్యం"లో సైతం ఉండేవి. విషయం అదికాదు. జాతీయ-లేదాసామాజిక జీవనానికి స్థిమితత్వం ఉన్నవాడు, వైయక్తిక బాధలను మనిషి దిగమ్రింగి వ్యక్తిగతమైన పరిష్కారమార్గాలను అనుసరిస్తాడు. అంతేగాని ప్రభుత్వాన్ని తలుచుకుని ఆగ్రహం చెందడు; నిస్పృహ తెచ్చుకోడు. పాలక వ్యవస్థ ఎటువంటిదైనా అది సక్రమంగా అందరూ ఆశించే పద్ధతిలో నడిస్తే (అత్యధిక భాగం) తన బాధలకు కారకుడు తనేనని సరిపెట్టుకుంటాడు. అంతేగాని మూక ఉమ్మడిగా నడి వీధినబడి అల్లరి చెయ్యడు కొద్దిమంది వివేచనా రహితులు ఆందోళనకు తలపడినా సంఘబలమే వాళ్లను అణచివేస్తుంది. ప్రభుత్వ ప్రమేయం అంతగా అక్కర లేదు.

ఇవాళ మొత్తం భారతజాతి వీదినపడినదా అనిపిస్తున్నది అగుపిస్తున్న దృశ్యం బాగులేదు. ఎక్కడికక్కడ వర్గాలుగా, కులాలుగా, మూకలుగా చీలిపోయి వీధిన పడడంవల్ల మొత్తం జాతి నీరసిస్తున్నది. ఇది యంత్రయుగం; సాంకేతిక పారిశ్రామిక యుగం. అందువల్ల, పాతకులాలు ఉంటూండగానే "కొత్తకులాలు" ఆవిర్భవించి సంఘటితమవుతున్నాయి. ఇవి వృత్తులకు సంబంధించినవి ఎక్కడికక్కడ మానసికంగా గోడలు లేవదీసి విడిపోతున్న జాతి చీలిపోయి నీరసిస్తున్నదా—లేక సంఘటితమవుతున్నదా?

మూలంలోకి వెళ్ళి అశాంతికారణాలను గ్రహించి, వాటిని తొలగించలేని ప్రభుత్వం, తన అశక్తతకు మేలి ముసుగు కప్పి అర్థంలేని కొన్ని నినాదాలను మంత్రాలవలె వల్లిస్తున్నది. ఒకసారి భయపెడుతుంది, మరొకసారి బుజ్జగిస్తుంది, వేరొకసారి ఆదర్శాలు వల్లిస్తుంది, ఇంకొకసారి భవిష్యత్తును మధురాతి మధురంగా చిత్రిస్తూ ప్రబోధిస్తుంది.

తన కర్తవ్యాన్ని శ్రద్ధగా, చిత్తశుద్ధితో ప్రాజ్ఞతతో నిర్వహించడం మినహా తక్కిన టక్కుటమారాది భంగిమలన్నీ ప్రదర్శిస్తున్నది.

ప్రజలు విసుగెత్తి నడి వీధినబడి అల్లరిచేయడంలో వింత ఏమున్నది?

దేశాన్ని పీడిస్తున్న సమస్యలలో ఏవి నివార్యమైనవో, అనివార్యమైనవేవో గ్రహించే శక్తి ప్రజానీకానికి ఉన్నది. ఆపాటి విచక్షణకు అక్షరాస్యత అక్కర లేదు. ఎక్కువ సంఖ్య భారతీయులు నిరక్షరాస్యులు కావచ్చుగాని ఆటవికులు కారు. కనీసం నాలుగువేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం, చరిత్ర, రెండూ ఉన్న జాతి 1947 లోనే కేవలం కాంగ్రెస్ వారి ధర్మమా అని కన్ను తెరిచిందనడం హాస్యాస్పదం. ఆ విధమైనప్రచారం కాంగ్రెస్ వారి అహంకారాన్ని మాత్రమే సూచిస్తుంది. జాతిలో ఎన్నో దౌర్బల్యాలు ఉండవచ్చునుగాని భారతీయులు చరిత్రహీనులు మాత్రం కారు.

పేదరికం మనకు కొత్తకాదు. శతాబ్దాల నుండి అనుభవిస్తున్నాము. కరువు కాటకాలు అంతకంటె కొత్త కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఇంద్రజాలాన్ని ప్రజలు ఆశించడం లేదు. శతాబ్దాల బాధలు రెండు దశాబ్దాలలో తీరిపోతాయా? అసంభవమని ప్రజలకు తెలుసు.

మరి ఆశిస్తున్నదేమిటి?-స్వార్థరహితమైన సుపరిపాలనను ఆశిస్తున్నారు న్యాయాన్ని పరిరక్షించే నిష్పాక్షిక పరిపాలనను ఆశిస్తున్నారు దేశచరిత్రలో ఎన్నో చీకటి ఘట్టాలు ఉన్నాయి ఐనప్పటికీ, సమగ్రంగా ఆకళించుకుంటే ఒక్క సత్యం స్ఫుటంగా కనిపిస్తుంది: స్వార్థరహితుడైన పరిపాలకుడు అధికారంలో ఉండి త్యాగమూర్తిగా భాసించి దేశ సౌభాగ్యం కోసమే కష్టించిన ప్రతి ఘట్టంలోనూ ప్రజలు అండగా నిలిచి తామూ అతడితోపాటే కష్టపడ్డారు. అటువంటి పాలకుడు పొరపాటు విధానాలను అవలంబించినా విస్మరించారు. తృష్ణాపూరితుడూ అవినీతిపరుడూ గద్దెనెక్కిన ప్రతిఘట్టంలోనూ జాతి యావత్తూ కలుషితమైంది. భారతీయులలో రెండు ప్రత్యేకతలూ ఉన్నాయి. నిటారైన ఆదర్శమూర్తి రంగంలోకి దిగి పిలుపునిస్తే ముందువెనుకలాలోచించకండా అనుసరించి త్యాగం చేస్తారు. అటు తరువాత ఒక తృష్ణాపూరితుడు రంగంలోకి వస్తే మరుక్షణంలోనే అన్ని పిలుపులనూ అవతలపారేసి సంఘవ్యతిరేక స్వార్థాన్ని అవలంబిస్తారు.

గాంధీజీకి భారతీయ హృదయం కూలంకషంగా అవగతమైంది. అందువల్లనే జాతీయ సాంస్కృతిక వారసత్వాన్ని విడనాడకండా దాని సహాయంతోనే జాతిని మేల్కొల్పగల్గారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కు సైతం యీ కిటుకు తెలుసు. అందువల్లనే తక్కిన విజయాలతోపాటు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విజయాన్ని సంస్థానాధీశ్వరుల విషయంలో సునాయాసంగా సాధించారు. పండిత నెహ్రూ వ్యక్తిగత ఆకర్షణ అనన్యమైనది. ఆయన కనిపిస్తేచాలు, భారతీయులందరూ మగ్ధులై పులకాంచితులయేవారు.

జనావళి యావత్తూ ఆయనను గాఢంగా ప్రేమించింది. తత్ఫలితంగా రాజకీయ సుస్థిరతను నెహ్రూ పరిరక్షించారు. ఐతే-ప్రజలు నెహ్రూను గాఢంగా ప్రేమించారుగాని ఆయన సిద్ధాంతాలను ఆమోదించి అనుసరించ లేకపోయారు. సరిగ్గా ఆ విషయంలోనే చిక్కు వచ్చింది. ఆయన శరీరంలోని కణకణమూ భారతదేశాన్ని ప్రగాఢంగా ప్రేమించింది. ఎనలేని త్యాగం చేసింది. అందుకనే భారతీయ హృదయం చలించిపోయి నెహ్రూను దైవంగా ఆరాధించింది. ఐతే ఆయన మేధస్సు పాశ్చాత్య సంస్కృతికి చెందినది. ఆయన రాజకీయ, ఆర్థిక సిద్ధాంతాలు అమోఘమైనవి కావచ్చుగాని, వాటి మూలవేళ్ళు యిక్కడ లేకపోవడం మూలాన, తాను ఆశించిన ఫలితాలను యివ్వలేకపోగా కొత్త సమస్యలను తెచ్చిపెట్టాయి. ప్రజలు అనుసరించ లేకపోయారు. కొన్ని సుదూర లక్ష్యాలను పెట్టుకుని వాటిని ఎలాగైనా సాధించాలనే కృషిలో నిమగ్నమై, కాంగ్రెస్ పార్టీలో బ్రహ్మ చెముడు డొంకలవలె పెరిగిపోయిన అవినీతిని నెహ్రూ అంతగా పట్టించుకోలేదు.

స్వర్గీయ లాల్ బహాదూర్ కు యీ పరిణామం తెలుసు; ఐనా తాను చేయగలిగిందేముంది? ఆయన ప్రధాని అయేసరికి అప్పుడే దేశవ్యాప్తంగా వ్యాధి ముదిరిపోయింది. భద్రంగా అడుగు వెయ్యాలి. ముందుగా తన బలాన్ని ఎక్కువ చేసుకోవాలి. ఎంతో నైపుణ్యంతో వ్యవహరించి బలాన్ని పుంజుకుని ప్రజల అభిమానాన్ని సంపూర్ణంగా అందుకుని తిరుగులేని నాయకుడిగా వ్యక్తిత్వాన్ని పెంచుకున్న ఉత్తరక్షణాన క్రూరవిధి ఆయనను కబళించింది. అది దేశం దురదృష్టం కాకపోతే మరేమిటి?

కథ మొదటికొచ్చింది. దేశ భవిష్యత్తు డజనుమంది పెత్తందారుల చేతుల్లోకి పోయింది. నిటారు నాయకుడు లేకపోతే పోయె, వాళ్లలో వాళ్ళకు ఐకమత్యంకూడా కరువైంది. ఎవరి మగ్గానికి వారే సేనాపతి. ప్రజలసంగతి. విధానాల విషయం, ఆలోచించే వారెవరు? "ఉక్కు మనిషి"గా బ్రహ్మాండమైన ప్రచారం జరిగిన శ్రీ కామరాజ్ మాటకూడా చెల్లుబడి కావడంలేదు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తిత్వం పెరగకపోగా, మిత్రులనుకూడా దూరం చేసుకోగల్గే ప్రతిభ ఆమెకు అపారంగా ఉందని అనుదినమూ రుజువవుతున్నది.

వీటన్నింటి ఫలితంగా అధికారపార్టీలో ఉన్న అవినీతి, పదవీతృష్ణ, వాటి మేలిముసుగులుకూడా తొలగిపోయాయి ప్రభుత్వ యంత్రాంగం తనకు తోచినట్లు యథేచ్ఛగా తిరుగుతున్నది. పట్టించుకునేవారెవరు? జాతీయ ఆర్థిక విధానాలు అయోమయంలో పడ్డాయి ఎటుపోతున్నామో ఎవరికీ తెలియడంలేదు. రాజకీయ సుస్థిరత, ఆర్థిక విధానాలకొక ధ్యేయం. కానరావు. ఇంతలో ఎన్నికలువచ్చి పడుతున్నాయి.

ప్రతీదీ అనిశ్చితంగా ఉన్నప్పుడు ఎవరి గోడు ఎవరు పట్టించుకుంటారు? అందుకనే వీలైనన్ని వర్గాలు వీధినబడి కోలాహలం చేస్తున్నాయి. నివారించగల సమస్యలకట్లు కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించడంలేదు. ఇది గోధూళివేళ కాబట్టి గోవు సమస్య వచ్చిపడింది. వీధిలాంతరు వెలగడంలేదనే చిల్లర సమస్యలను పట్టించుకొనేవారెవరు?

రాజకీయ పర్యావలోకనం

తాష్కెంట్ ఒప్పందం అమలుకు మనదేశం కృషి

సోవియెట్ రష్యా సహాయ సహకారాలతో 1966 జనవరి 10వ తేదీన భారత, పాకిస్తాన్ దేశాలు కుదుర్చుకున్న తాష్కెంట్ ఒప్పందానికి పూర్తిగా కట్టుబడి వుండటంలోనూ, ఆ ఒప్పందపు నిబంధనలను తు.చ తప్పకుండా పాటించడంలోనూ భారతదేశానికి సాటి చరిత్రలో మరెక్కడా కన్పించదు. ఆ ఒప్పందంమీద భారతదేశం తరఫున సంతకంచేసిన ప్రధానమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి. ఆకస్మికంగా మరణించారన్న దారుణ విషాదవార్త మరునాడే భారత ప్రజలకు తెలిసి దేశ ప్రజలందరూ అపారదుఃఖ సముద్రంలో మునిగిపోయారు. తమ నాయకుడు అస్తమించినా ఆయన పవిత్ర హామీనానికి భారతప్రజలందరూ కడు విధేయతతో, పాటించడానికి కట్టుబడివున్నారు. తమ నాయకుడు వదలదిద్దిన శాంతిపథాన్నే అనుసరించడానికి భారతదేశం దీక్ష వహించింది. ఆ ఒప్పందాన్ని తు చ తప్పకుండా పాటించడం భారత ప్రజలందరి విద్యుక్తధర్మమైంది.

భారత పాకిస్తాన్‌ల మధ్య 1965 సెప్టెంబరులో ప్రారంభమైన సాయుధ పోరాటం సందర్భంగా. ఉభయదేశాల మధ్య తెగిపోయిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోవాలని తాష్కెంట్ ఒప్పందంలోని ఐదవ అధ్యాయంలో పేర్కొనబడివున్నందున, తత్ఫర్యవసానంగా, భారత, పాకిస్తాన్‌ల హైకమిషనర్లు, తమ ఉద్యోగస్థలాలకు 1966 జనవరిలో తిరిగివెళ్లి, తమతమ అధికార బాధ్యతలను యథాప్రకారంగా నిర్వహించడం మొదలెట్టారు.

ఏడవ అధ్యాయంలో పేర్కొన్న ప్రకారం, తమతమ సైనిక బలాలను, 1965 ఆగస్టు 5వ తేదీకి పూర్వం ఎక్కడ వున్నాయో ఆ చోటుకు అనుకున్న ప్రకారం 1966 ఫిబ్రవరి 25 నాటికి, రెండు దేశాలు ఉపసంహరించాయి. అరవ అధ్యాయంలో పేర్కొన్న ప్రకారం ఉభయ దేశాలమధ్యా కమ్యూనికేషన్సు పునరుద్ధరించబడ్డాయి. ఉభయ దేశాలమధ్య గల యితర ఒప్పందాలను పునరుద్ధరించాలని కూడ అదే అధ్యాయంలో పేర్కొనబడింది. అదేప్రకారం వలసవచ్చిన ఉద్యోగులకు పెన్షను చెల్లించడానికి, సాయుధ పోరాటం సందర్భంలో రద్దుకాబడిన ఒప్పందం 1966 మే 1వ తేదీన పునరుద్ధరించబడింది.

భారత, పాకిస్తాన్ దేశాల అధికారులు నిర్ణీత గడువులోపల పలుసార్లు సమావేశమై, రెరుబారీ, హిల్లీలను, తూర్పు సరిహద్దున మరికొన్ని ప్రాంతాలను విడగొట్టడానికి తీసుకోవాల్సిన చర్యల విషయంలో అంగీకారానికి వచ్చారు.

కొన్ని ప్రత్యేక తరగతులకు చెందిన వారి రాకపోకలకును, తూర్పు పశ్చిమ సరిహద్దులలో ఒక్కొక్క తనిఖీ కేంద్రాన్ని తెరిచి వుంచడానికి ఉభయపక్షాలూ చర్చలుతీసుకొన్నాయి ఎనిమిదవ అధ్యాయంలో పేర్కొన్న ప్రకారం, సాయుధపోరాట సమయంలో, వరస్పరం పట్టుబడిన శత్రు ఆస్తులను, ఎవరివారికి తిరిగియిచ్చివేయడం గురించి చర్చలు కొనసాగాయి. భారతదేశానికి పట్టుబడిన మూడు పాకిస్తాన్ నౌకలను, సైనిక సామగ్రి మినహాగా యితర సరుకులనూ పాకిస్తాన్‌కు తిరిగియిచ్చివేస్తారని భారతదేశం 1966 జూలైలో ప్రకటించింది. దాదాపుగా వాటన్నింటినీ భారతదేశం తిరిగి యిచ్చివేసింది.

సైనిక బలాల ఉపసంహరణకాండ 1966 ఫిబ్రవరి 25వ తేదీన పూర్తి అయిన తర్వాత భారత, పాకిస్తాన్‌ల సైనిక ప్రధానులు సమావేశమై సైన్యాలనుసరిహద్దులకుకదిలించేముందు పరస్పరం తెలియచేసుకోవాలని ఒప్పుకున్నారు, ఉభయ దేశాల వైమానిక దళ ప్రధానుల సమావేశం యిటీవలే జరిగింది.

రావల్పిండి సమావేశం

తాష్కెంట్ ఒప్పందం తాలూకు యితర నిబంధనలను అమలుజరిపడానికి గాను, భారత, పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో సమావేశం జరగాలని 1966 జనవరి 28న భారత దేశం కోరింది. ఒప్పందంలోని ఆరవ అధ్యాయంలోగల నిబంధనల మేరకు ఆర్థిక వాణిజ్య కమ్యూనికేషన్సు సంబంధాల పునరుద్ధరణా, ఎనిమిదవఅధ్యాయంలో పేర్కొన్న ప్రకారం ఆస్తుల బదిలీలకు సంబంధించిన విషయాలు ఆ సమావేశంలో చర్చించాలని భారతదేశం ప్రతిపాదించింది. ముగ్గురు మంత్రులు. ఐదుగురు కార్యవర్గులతో కూడిన రాయబారవర్గాన్ని భారతదేశం పంపింది. శరణార్థులపరిటాయింపు తూర్పు నదీ జలాల వినియోగాలను గురించి చర్చలు జరగాలన్న పాకిస్తాన్ ప్రతిపాదనకు భారతదేశం అంగీకరించింది. ఫలితంగా 1966 మార్చి 1-2, తేదీలలో రావల్పిండిలో ఆ సమావేశం జరిగింది.

తాష్కెంటు ఒప్పందం దృష్ట్యా, ఆ ఒప్పందం నిబంధనల మేరకు, ఉభయ దేశాల సంబంధాలను మెరుగుపరచడానికి, ఏర్పాటులో సైనాసరే పాకిస్తాన్‌తో సమావేశం కావడానికి భారతదేశం సిద్ధంగా వున్నదని భారతప్రధాన మంత్రి ఈ ప్రతిపాదనను భారతదేశం ఎన్ని సార్లు చేసినా, యిప్పటి వరకూ అట్టి సమావేశం జరగనేలేదు. తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలు పరచడంలో పాకిస్తాన్‌తో పూర్తిగా సహకరించడానికి. భారతదేశం సర్వసిద్ధంగా వున్నదనీ, ఏ అంశాన్నైనా సరే, మూడు పరతులు లేకుండా ఉభయ దేశాల సంబంధాలు మెరుగవాలన్న ఆకాంక్షతో, చర్చలు జరపడానికి తాను సిద్ధమేనని భారతదేశం తెలియజేసింది.

పాక్ వైఖరి

పై ప్రతిపాదన పట్ల పాకిస్తాన్ అనుసరించిన వైఖరి నిరాశాజనకంగా వుంది ఉభయ దేశాల మధ్య నేడు టెలిగ్రాఫిక్, టెలిఫోను సర్కీటులను మెరుగుపరచడానికి, వాటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను పరిష్కరించుకోడానికి, ఉభయ దేశాల టెలిగ్రాఫ్, టెలిఫోను శాఖల ప్రతినిధుల సమావేశం జరగాలని భారతదేశం చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ నుంచి యింతవరకూ సమాధానం లేదు

వళపరచుకున్న ఆస్తిపాస్తులను తిరిగి యిచ్చివేయడం విషయంలో మూడు భారతీయ నౌకలను మాత్రమే తిరిగి యిచ్చివేయడానికి పాకిస్తాన్ అంగీకరించింది. ఇంతేకాదు, భారతదేశంపై విద్వేష ప్రచారాన్ని పాకిస్తాన్ యథావిధంగా కొనసాగించడం ప్రారంభించేగాక, ఉభయదేశాల సంబంధాలను మెరుగుపరచడానికి భారతదేశం చేసిన ప్రతిపాదనలు ముందుకు సాగకుండా చేస్తోంది పాకిస్తాన్.

పశ్చిమ సరిహద్దునా, తూర్పు సరిహద్దునా, భారతదేశం 50 తనిఖీ కేంద్రాలను తెరిచివుంచి, ప్రయాణానుమతి పత్రాలు, ప్రవేశానుమతి పత్రాల పథకం కొనసాగడానికి భారతదేశం తోడ్పడుతున్నది. పాకిస్తాన్ మాత్రం ఈ పని చేయడంలేదు. పాకిస్తాన్ నిర్బంధించిన నౌకలనూ, సరుకులను, ప్రత్యామ్నాయ పద్ధతిలో, భారతదేశానికి తిరిగి యివ్వబోస్తిందిగా 1965 నవంబరులో భారతదేశం కోరింది. పాకిస్తాన్ మాత్రం పోరాట సమయంలో యిరుపక్షాలూ నిర్బంధించిన రైల్వే వాగనులను, రైళ్లలను పరస్పర ప్రాతిపదికపై, యిచ్చి పుచ్చుకోవాలన్నది. నిర్బంధంలోవున్న అన్ని ఆస్తులను, ఎవరిని వారికి యిచ్చివేయాలని భారతదేశంచేసినప్రతిపాదనకుసమాధానంలేదు

1966 మార్చిలో, భారత-పాకిస్తాన్‌ల వార్షిక ముపాయిదాకు పదిమంది పాకిస్తాన్ కవులను భారతదేశం ఆహ్వానించింది పాకిస్తాన్ సమాధానంయివ్వలేదు

ఉభయ దేశాలమధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాలను పెంపొందించడానికి దీర్ఘకాలిక చర్యలను గురించి చర్చలు జరపడానికి సుముఖంగా వున్నట్లు భారతదేశం తెలియచేసింది. పాకిస్తాన్ నుంచి ఎట్టి సమాధానం రానందున, 1966 మే 26న పాకిస్తాన్‌తో వాణిజ్యంపై విధించిన నిషేధాలను భారతదేశం రద్దుచేసింది. భారతదేశంతో వ్యాపారంపై పాకిస్తాన్ విధించిన నిషేధం యింకా అల్లాగే వుంది.

తాష్కెంటు ఒప్పందం నిబంధనలకు కట్టుబడి భారతదేశం వ్యవహరిస్తున్నదనీ, పాకిస్తాన్ పైపరి చాలా అసంతృప్తికరంగా వున్నదనీ, పై అంశాలన్నీ ధృవపరుస్తున్నాయి. ముఖ్యంగా 1966 ఫిబ్రవరిలో సైనిక బలాల ఉపసంహరణ పూర్తి అయినప్పటి నుంచీ, పరిస్థితి యథాతథంగానే వుండిపోయింది.

భారతదేశంతో సత్సంబంధాలు నెలకొల్పుకోడానికి తాష్కెంట్ ఒప్పందం పాకిస్తాన్‌కు గొప్ప అవకాశాన్ని చ్చింది. తాష్కెంట్ సమావేశాల సందర్భంలో, కాశ్మీరు విషయంలో అంగీకారం కుదరడం యిప్పట్లో సాధ్యం కానని భావించి, 1965 సెప్టెంబరు సాయుధ సంఘర్షణ దుష్పరిణామాలను నివారించి విభేదాలను తొలగించి, శాంతి స్నేహాల ప్రాతిపదికపై ఉభయదేశాల మధ్య సహకారగడ్డాపాలు సాధించుకున్నపక్షపక్షి జరగాలని నాయకులు అభిప్రాయపడ్డారు ఏదో ఒక ప్రత్యేక సమస్య విషయంలో ఉభయదేశాలకూ అంగీకారం కుదరక పోయినా. స్నేహ సంబంధాల పెంపుదలకు అవకాశం కల్పించబడింది. అందువల్లనే కాశ్మీరు విషయంలో ఎట్టి చర్యనూ తీసుకోవాలో ఒప్పందంలో ఎక్కడా సూచించబడలేదు. పాకిస్తాన్ మాత్రం కాశ్మీరు సమస్యా పరిష్కారం ముందు మరతుగా భావించి, యితర విషయాలలో కూడ అంగీకారం కుదుర్చుకోడానికి పాకిస్తాన్ ముందుకు రాకుండా కూర్చుంది. పర్యవసానంగా, ఉభయ దేశాల మధ్యా అనుమానం, జంకు క్రమంగా పెరుగుతున్నాయి.

తాష్కెంట్ సమావేశ వార్షికోత్సవాన్ని సముచిత పద్ధతిలో జరుపుకోడం అంటే, పాకిస్తాన్, భారతదేశం రెండూ తాష్కెంట్ ఒప్పందంలోని నిబంధనల పట్ల ప్రగాఢ విశ్వాసం వుంచి, ఉభయ దేశాలతో కూడిన వాతావరణాన్ని పారదోలి ఇరుగు పొరుగు వారుగా, స్నేహితులుగా, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి కృషి చేయడం.

పాకిస్తాన్‌తో చెలిమికోసం భారతదేశం యిప్పటికీ చెయ్యి అందిస్తోంది. స్వీకరించడమో తిరస్కరించడమో పాకిస్తానే నిర్ణయించుకోవాలి.

ఒనమాలు

అత్తాపురమునకు తారురోడ్డుఅవసరము

ఆర్యా

హైద్రాబాదుజిల్లాలో నిఅత్తాపురము గ్రామములో 2వేలకుపైగా జనాభా కలదు. ఇందులో అనేక మందినిత్యం సమీపములోఉన్న హైదరాబాదుకుపోయి వస్తుంటారు. ప్రస్తుతము ఈమార్గంకంకర రోడ్డుగాఉన్నది. కిషన్‌బాగ్ నుండి(బస్సు స్టాండు) లాంబాగ్ మీదుగా అత్తాపురము వరకు ఈరోడ్డు రెండుమైళ్లు ఉండవచ్చు.

ఈరోడ్డుపై కంకర వేయించి సంవత్సరముకూడా కాలేదుకాని అక్కడక్కడ రాళ్ళులేచాయి. ప్రజలసౌకర్యమునకై అధికారులు రోడ్డుపై మన్నుపోయించారు, కానిఅది ప్రజలకు సౌకర్యంగా లేదు. ఈకంకరరోడ్డు మీదుగా వేరే గ్రామాలకువెళ్ళవచ్చులారీలు మోటార్లు మోటారుసైకిళ్ళు వల్లలేచే దుమ్ము ధూళి, క్రిములవల్ల ప్రజలు బాధపడుతున్నారు, ఇదిఅనారోగ్యమునకుగూడా దారితీస్తున్నది.

ఈరోడ్డును మురురోడ్డుగా మార్చాలని కోరుతున్నాము.

యం. శర్బలింగంగౌడ్.
కె. చంద్రారెడ్డి

హైదరాబాద్

* * * *

గౌలిపురంలో విద్యుత్ సరఫరా ఇబ్బందులు

ఆర్యా,

గౌలిపురంలో విద్యుత్ సరఫరాకు నిత్యం కొన్ని సార్లు యినా అంతరాయం కలుగుతూ ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇక విధి దీపాలు కూడా సంతృప్తికరంగా లేవు. కొన్ని వీధులలో అసలే దీపాలు లేవు. మరికొన్ని చోట్ల బల్బులు ఉండవు. అధికారులు తగుచర్యలు గైకొనాలని మనవి.

పులిజాల రవీంద్రరావు
గౌలిపురం, హైద్రాబాద్

* * * *

కొలుమాల ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరా

ఆర్యా,

కడప తాలూకా కొలుమాలపల్లె గ్రామంలో వ్యవసాయ పనులకుగాను విద్యుచ్ఛక్తి సరఫరాచేయడానికి ఉద్దేశించిన పథకాన్ని మూడు సంవత్సరాల క్రితం మంజూరుచేసారు, దాదాపు సంవత్సరంక్రితం విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు కార్యక్రమంలో భాగంగా 30 స్తంభాలు కూడా చేసారు. ఆ తరువాత పనేమీ సాగలేదు. ఇక ఆ సంగతి చూసినవారే లేకపోయారు.

ఈప్రాంతంలో బావుల ఆధారంతోపే రైతులు వ్యవసాయంచేస్తున్నారు. విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమం పూర్తి కాకపోవడంవల్ల వ్యవసాయ పనులకు అంతరాయం ఏర్పడుతున్నది. కాబట్టి ఇప్పటికైనా రైతుల సౌకర్యార్థం విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు పూర్తి చేయవలసినదిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కొలుమాల లక్కు గంగిరెడ్డి

ఆదర్శప్రాయమైన తాష్కెంట్ ప్రకటన

తాష్కెంట్ ప్రకటన వెలువడి 1967 జనవరి 10వ తేదీకి, సరిగా ఒక సంవత్సరం నిండుతుంది. ఆ ప్రకటన ప్రాధాన్యం, కేవలం రెండుదేశాల (భారత, పాకిస్తాన్‌ల) మధ్య సంబంధాలకుమాత్రం పరిమితమయినది కాదు: వాటికి చాలా అతీతమయినది. ఉద్వేగరహితంగా ఆలోచించగలిగి పొందిన స్థితితో వ్యవహరించే పక్షంలో, విభిన్న దేశాల మధ్య సమస్యలను, అవి ఎంత తీవ్రమయిన వయినప్పటికీకూడా, శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకునేందుకు వీలు ఉంటుంది అనడానికి, ఈ ప్రకటన ఒక ప్రబల నిదర్శనం.

స్వర్గీయ లాల్ బహాదూర్ శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌లు ఈ ప్రకటనపై సంతకాలు చేసినప్పటినుంచీ, ఈ సంవత్సర కాలంలోనూ, భారత-పాకిస్తాన్‌లమధ్య సంబంధాలకు సంబంధించిన అన్ని విషయాలలోనూ, ఒకేరకంగా గణనీయమైన ఫలితాలు లభించలేదనుకోండి. అయితే ఈ ప్రకటన ప్రయోజనాలను అంచనా వేసేటప్పుడు, ఒక విషయం మాత్రం గుర్తు ఉంచుకోవాలి. కేవలం, ఆడంబరంగా పైకి చెప్పేమాటల కూర్పుగా మాత్రమే దానినిపరిగణించకూడదు.

భారతదేశం, తాష్కెంట్ ప్రకటనకే సమీపిరా కట్టుబడి ఉన్నదీ అంటే కేవలం అది భారత పాకిస్తాన్‌ల మధ్య పీటముళ్లు వేసుకున్న విభేదాలనుపరిష్కరించుకునేందుకు గల బాధ్యతమయిన ఒక మార్గం కావటం వల్లనే కాదు- తాష్కెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో సోవియట్ యూనియన్, ప్రధాన పాత్రవహించినందువల్లనే కాదు అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాల విషయంలో సర్వత్రాపాటించదగిన ప్రాతిపదిక సూత్రాంగా, భారతదేశం ఎంతో ధైర్యంగా చెప్పవచ్చిన వాదానికి అక్షరరూపమే తాష్కెంట్ ప్రకటన. వేర్వేరు దేశాలమధ్య ఉండే సమస్యలన్నీ, శాంతియుతంగానే పరిష్కరించుకోవాలి. ఒకవిధంగా చూస్తే అంతర్జాతీయ సమస్యలకు శాంతియుత పరిష్కారమే కుదుర్చుకోవాలి అంటూ యునైటెడ్ నేషన్స్ సర్వ ప్రతినిధిసభ ఉద్బోధించిన ప్రాతిపదిక సూత్రాన్నే తాష్కెంట్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పవచ్చు.

ప్రకటన సారాంశం

పాకిస్తాన్, భారత దేశాలు, తమ మధ్య ఇంకా పరిష్కారమవకుండా మిగిలిపోయిన విభేదాలన్నిటినీ, బల ప్రయోగంతో ఆయుధ ధారణతో నిమిత్తం లేకుండా పరిష్కరించుకోగల మని మరోసారి స్పష్టం చేయటమే. ఈ ప్రకటన సారాంశం ఇది పాకిస్తాన్‌తో "నిర్యుద్ధవుటొడంబడిక"ను కుదుర్చుకోవాలని భారతదేశం, పదేపదే చేసిన ప్రయత్నాలకు అనుగుణంగా కలిగిన పరిణామమేకాదు. అలాగు అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం ప్రచారం చేస్తూ వచ్చిన సహజీవన సూత్రాన్ని పునరుద్ఘాటించడంకూడాను.

స్వాతంత్ర్యం సిద్ధించినది లగాయతూ, భారతదేశం ప్రపంచ సంస్థలతో, అవకాశం వచ్చినప్పుడల్లా, అంతర్జాతీయ విభేదాలను పరిష్కరించుకునేందుకు శాంతి యుత విధానాలనే అనుసరించాలని ఉద్ఘాటిస్తూ వచ్చింది. ఇదే మాటానికి అనుగుణంగా, పాకిస్తాన్‌తోగల విభేదాలన్నిటి పరిష్కారానికి బల ప్రయోగం అన్నదానికి అవకాశం లేకుండా చేసేందుకే, 1949నుంచీ ప్రయత్నిస్తూ ఉంది భారతదేశం.

భారతదేశ కృషి

ఈ పద్ధతులకు అనుగుణంగానే యుక్త ప్రకటన చేసేందుకు భారత దేశం, ప్రప్రథమంగా 1949 డిసెంబర్ 23వ తేదీన తన సంసిద్ధతను వ్యక్తపరిచింది.

ఆదరిమిలా, పాకిస్తాన్ ప్రధానికి ఒక లేఖ వ్రాస్తూ ప్రధాన మంత్రి నెహ్రూ "మన ఉభయదేశాలమధ్యగల వ్యవహారాలను పరిష్కరించినా, శాంతియుత, పద్ధతులద్వారానే పరిష్కరించ నిశ్చయించినట్లు అనుదిగ్ధంగా గనక మనం ప్రకటించినట్లయితే, మన ప్రజలకు యుద్ధభీతి తొలగిపోతుంది. కనుక జలంటి ప్రకటన చేయటమే మన ఇరు దేశాలకూ, యావత్ప్రపంచానికి కూడా అపారమైన సేవ చేసినట్లు కాగలదు- అన్నారు.

తర్వాత 1956లో మరోసారి ఈ వి

పాక్ వైఖరి వల్ల ఉభయ దేశాల మధ్య భయ సందేహాలు

తాష్కెంట్ ఒప్పందంపట్ల తిరిగి విశ్వాసం ప్రకటించాలని విదేశాంగ మంత్రి చాగ్లా సూచన

న్యూఢిల్లీ, జనవరి 9

భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ తాష్కెంట్ ఒప్పందపు నిబంధనల పట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటించి, ఆ నిబంధనలను పూర్తిగా పాటించడానికి ఉభయ దేశాలు స్నేహ సంబంధాలు కలిగి, ఇరుగు పొరుగు మిత్రుల వలె వ్యవహరించటానికి తగిన వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయడమే, తాష్కెంట్ సమావేశపు జ్ఞాపకోత్సవానికి సార్థకత చేకూర్చ గలదనిని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ యం. సి. చాగ్లా భారత సోవియట్ సాంస్కృతిక సంఘానికి పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు

శ్రీ చాగ్లా ఇలా పేర్కొన్నారు:

తాష్కెంట్ ప్రకటన ప్రాముఖ్యాన్ని గుర్తించటం అందరి విధి. భారత పాకిస్తాన్‌ల మధ్య సాయుధ పోరాటాన్ని నిలిపివేస్తూ భద్రతా సంఘం యుద్ధ విరమణ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత కూడా భారత పాకిస్తానులమధ్య స్నేహ సంబంధాలు ఏర్పడలేదు. ఉభయులను సమావేశ వేదిక వద్దకు తీసుకు రావటానికి అత్యున్నతస్థాయిలో దౌత్య కృషి అవసరమైనది. రష్యా ప్రధాన మంత్రి ఈ ప్రయత్నంలో కృతకృత్యులై అప్పటి మన ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిని పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌ను తాష్కెంట్‌కు రప్పించారు. తాష్కెంట్ సమావేశం ఉభయ దేశాల స్నేహ సంబంధాల చరిత్రలో మరొక మైలు రాయి వంటిది ఒక దేశ వ్యవహారాలలో రెండవదేశం జోక్యం కల్పించరాదని భారతదేశం మొదటినుంచీ కోరుతున్న దానినే ఈ ఒప్పందం పునరుద్ఘాటించింది. దీ అభిప్రాయం ప్రకారం నిర్బంధ ప్రకటనపత్రంపై సంతకం చేయడానికి పాకిస్తాన్‌ను బలవంతపెట్టడం జరిగింది. పరిగాదీని నేభారతదేశం ఎన్నాళ్ళనుంచో కోరుతుంది. అపరిష్కారంగా వున్న వివాదాలన్నింటినీ శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ఉభయ దేశాలూ అంగీకరించాలని ఈ ప్రకటన నిర్దేశిస్తున్నది. లోగడ నుంచీచెలరేగుతున్న ఏ ఒక్క వివాదం లేక వివాదాల విషయంలో యుద్ధానికి దిగకుండా వుండడానికి రెండు దేశాలుఅంగీకరించాయి. ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వివాదాల పరిష్కారానికి మూడో పక్షం జోక్యం కలిగించుకోరాదని కూడ అంగీకరించబడింది. ఉభయ దేశాలూ. పరస్పర సంబంధాలను పెంపొందించుకునిసంపూర్ణ సామరస్య సాధనకు కృషి చేయాలని అంగీకరించ బడింది.

తాష్కెంట్ ఒప్పందం నిబంధనలను పాటించడానికి భారతదేశం సదా కృషి చేస్తూండగా పాకిస్తాన్ అట్టి ఉద్దేశాన్ని కనపరచడం లేదు. ఫలితంగా ఉభయ దేశాలమధ్యా భయ సందేహాలు వుంటూనే వున్నాయి.

రాజనీతిజ్ఞతకు నిదర్శనం

"తాష్కెంట్ ప్రకటన, రాజనీతిజ్ఞతకు చక్కటి నిదర్శనం. గట్టి నమ్మకంతో పూనుకుని చేసిన కృషికిదృష్టాంతం కూడా. భారత, పాకిస్తాన్‌ల మధ్య చాలాకాలంగా ఉంటూ అనుమానాలకు అపోహలకే కాక చివరకు, సాయుధసంఘర్షణకు సహితం దారి తీసిన అడ్డుగోడను తొలగించేనిమిత్తం ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్, ప్రధాన మంత్రి లాల్ బహాదుర్ శాస్త్రిగార్లను తాష్కెంట్‌కు ఆహ్వానించి సమావేశం యేర్పాటుచేసినఘనతసోవియట్ యూనియన్‌కు దక్కుతుంది. భారత ఉపఖండం లోనిరెండుపొరుగుదేశాల మధ్య స్నేహ సంబంధాలను ఏర్పరిచి శాంతిస్థాపనకు దోహదం చేయడానికే ఆలాటపడింది సోవియట్ యూనియన్. భారతదేశంలో కొందరికి నచ్చక పోవచ్చునని తోచినప్పటికీకూడా ప్రధాని లాల్ బహాదూర్, ఎంతో ధైర్యంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. తమఉభయ దేశాలమధ్య శాంతియుత పరిస్థితులు పెంపొందేటట్లు చూడాలన్న పరమ ప్రయోజనదృష్ట్యా ఇప్పటికి ఎటు తిరిగి, భారతీయులు ఈఒప్పందంమోదించకపోరు అనికూడా ఆయన గ్రహించారు. అని శ్రీ చాగ్లా తాష్కెంట్ ప్రకటన వార్షికోత్సవ సందర్భంగా ప్రచురించిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు ఆయన ఇంకా ఇలా వ్రాసారు:

భారత పాకిస్తాన్ దేశాలు రెండూ, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోరాదని, ఇరుదేశాల మధ్య ఇంకా పరిష్కారంకావలసినవి కొన్నిటినీ శాంతియుతపద్ధతులద్వారా పరిష్కరించుకోవాలనీ, వివిధ స్థాయిలోనూ ఉభయదేశాల మధ్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకోవాలనీ తాష్కెంట్ ప్రకటనలో పేర్కొన్నారు మూడో వారెవరూ పూనుకుని మధ్యవర్తిత్వం నెరపడాన్ని ఉభయ దేశాలూ, పరిగాదీని నేభారతదేశం ఎన్నాళ్ళనుంచో కోరుతుంది. అపరిష్కారంగా వున్న వివాదాలన్నింటినీ శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఉభయ దేశాలూ అంగీకరించాలని ఈ ప్రకటన నిర్దేశిస్తున్నది. లోగడ నుంచీచెలరేగుతున్న ఏ ఒక్క వివాదం లేక వివాదాల విషయంలో యుద్ధానికి దిగకుండా వుండడానికి రెండు దేశాలుఅంగీకరించాయి. ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వివాదాల పరిష్కారానికి మూడో పక్షం జోక్యం కలిగించుకోరాదని కూడ అంగీకరించబడింది. ఉభయ దేశాలూ. పరస్పర సంబంధాలను పెంపొందించుకునిసంపూర్ణ సామరస్య సాధనకు కృషి చేయాలని అంగీకరించ బడింది.

తాష్కెంట్ ఒప్పందం నిబంధనలను పాటించడానికి భారతదేశం సదా కృషి చేస్తూండగా పాకిస్తాన్ అట్టి ఉద్దేశాన్ని కనపరచడం లేదు. ఫలితంగా ఉభయ దేశాలమధ్యా భయ సందేహాలు వుంటూనే వున్నాయి.

రాజనీతిజ్ఞతకు నిదర్శనం

"తాష్కెంట్ ప్రకటన, రాజనీతిజ్ఞతకు చక్కటి నిదర్శనం. గట్టి నమ్మకంతో పూనుకుని చేసిన కృషికిదృష్టాంతం కూడా. భారత, పాకిస్తాన్‌ల మధ్య చాలాకాలంగా ఉంటూ అనుమానాలకు అపోహలకే కాక చివరకు, సాయుధసంఘర్షణకు సహితం దారి తీసిన అడ్డుగోడను తొలగించేనిమిత్తం ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్, ప్రధాన మంత్రి లాల్ బహాదుర్ శాస్త్రిగార్లను తాష్కెంట్‌కు ఆహ్వానించి సమావేశం యేర్పాటుచేసినఘనతసోవియట్ యూనియన్‌కు దక్కుతుంది. భారత ఉపఖండం లోనిరెండుపొరుగుదేశాల మధ్య స్నేహ సంబంధాలను ఏర్పరిచి శాంతిస్థాపనకు దోహదం చేయడానికే ఆలాటపడింది సోవియట్ యూనియన్. భారతదేశంలో కొందరికి నచ్చక పోవచ్చునని తోచినప్పటికీకూడా ప్రధాని లాల్ బహాదూర్, ఎంతో ధైర్యంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. తమఉభయ దేశాలమధ్య శాంతియుత పరిస్థితులు పెంపొందేటట్లు చూడాలన్న పరమ ప్రయోజనదృష్ట్యా ఇప్పటికి ఎటు తిరిగి, భారతీయులు ఈఒప్పందంమోదించకపోరు అనికూడా ఆయన గ్రహించారు. అని శ్రీ చాగ్లా తాష్కెంట్ ప్రకటన వార్షికోత్సవ సందర్భంగా ప్రచురించిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు ఆయన ఇంకా ఇలా వ్రాసారు:

భారత పాకిస్తాన్ దేశాలు రెండూ, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోరాదని, ఇరుదేశాల మధ్య ఇంకా పరిష్కారంకావలసినవి కొన్నిటినీ శాంతియుతపద్ధతులద్వారా పరిష్కరించుకోవాలనీ, వివిధ స్థాయిలోనూ ఉభయదేశాల మధ్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకోవాలనీ తాష్కెంట్ ప్రకటనలో పేర్కొన్నారు మూడో వారెవరూ పూనుకుని మధ్యవర్తిత్వం నెరపడాన్ని ఉభయ దేశాలూ. ఈ ప్రకటనసముఖంగాతిరస్కరించాయి. తమకై తామే పూనుకునిసమాలోచనల ద్వారా, సమస్యలకు పరిష్కారం కుదుర్చుకోవటం అవసరమని పేర్కొన్నాయి.

"ఆ ప్రకటనపై సంతకాలు జరిగిన నాటినుంచీ, భారతదేశం దానిలోని షరతులకే కట్టుబడి వ్యవహరిస్తున్నది. పాకిస్తాన్ అధికారులతోనూ, మంత్రులతోనూ, సమావేశాలు ఏర్పాటు చేసేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. సాయుధ సంఘర్షణ ఫలితంగా ఏర్పడిన సమస్యల పరిష్కారానికీ, తమ ఉభయ దేశాల ప్రజలమధ్య సంబంధాలను మెరుగుపరచడానికీ ప్రయత్నించింది. మామూలు పరిస్థితులు తిరిగి ఏర్పడాలనీ, తమ ఇరుదేశాలమధ్య స్నేహ సామరస్యాలు పెంపొందాలనీ ఎంతగానో అభిలషించింది.

"అయితే మైత్రి అన్నది ఏకపక్షంగా పాటుబడటంవల్ల ఏర్పడేది కాదు. కలహం ఏర్పడడానికి ఇద్దరు, ఏవిధంగా అవసరమో, గతాన్ని మరిచిపోయి, కరచాలనం చేసుకుని మెరుగయిన భవిష్యత్‌ను సృష్టించుకునేందుకు పాటుపడడానికి కూడా, ఇద్దరు అవసరం.

"తాష్కెంట్ ప్రకటన ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూన్న ఈ తరుణంలో, ఏ మనోభావాలతోనయితే దానిని రూపొందించడం జరిగిందో, ఆ భావాలనూ, దైఖరినీ పునరుద్ధరించడానికి శాయశక్తులా పాటుబడటం మన అందరి విధి".

జనవరి 11న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమైక్యతాదినం

హైదరాబాద్ జనవరి 9 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులంతా యీనెల 11వ తేదీన "సమైక్యతాదినం" జరుపుతారు. ఉత్తరప్రదేశ్ లో సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులపట్ల సానుభూతి ప్రకటిస్తూ సభలు ఊరేగింపులు జరుపుతారు. నల్ల బ్యాడ్జీలను ధరిస్తారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య రాష్ట్రశాఖ సంయుక్త కన్వీనర్ శ్రీ దామోదరరావు నేడిక్కడ విలేకరులకు ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, అవలంభిస్తున్న వైఖరిని ఖండిస్తూ సమైక్యతా దినం జరుపవలసినదిగా కేంద్ర సమాఖ్య రాష్ట్రశాఖలను ఆదేశించినది.

అమెరికా రక్షణ మంత్రిత్వరలో రాజీనామా చేసేసూచన

న్యూయార్క్ జనవరి 9 (ఎ. ఎఫ్. పి.)

అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమారా పదవీ సమీప కాలంలో రాజీనామా చేయవచ్చునని "న్యూస్ వీక్" పత్రిక ప్రచురించినది

ఒకయూనివర్సిటీ ప్రెసిడెన్షియల్ పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ఆయన అంగీకరించినట్టు వాషింగ్టన్ వర్గాలద్వారా తెలిసినదని ఆ పత్రిక పేర్కొన్నది.

మురికివాడలనిర్మూలనకు ప్రత్యేక పథకం

గాంధీ శతజయంతిలోగా అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9

పశ్చిమ గోదావరి ప్రాంతంలో విధిదీపాలకు కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మొన్న ప్రారంభోత్సవం చేసారు.

విజయవాడలోని వివిధ మురికివాడలలో ఆధునిక సౌకర్యాల కల్పనకై త్వరలో ఒక సమగ్ర పథకం రూపొందించి 1969అక్టోబర్ 2వ తేదీ-గాంధీ శతజయంతిలోగా అమలు పరచగలమని డాక్టర్ రావు వెల్లడించారు

రాష్ట్రం అంతటా మద్యనిషేధం అమలుకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ సంఘం అధ్యక్షులు శ్రీ యం. కేశవులు నేడొక ప్రకటనచేస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో మద్యనిషేధాన్ని గట్టిగా అమలుపరచాలని లేనిపక్షంలో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయని పేర్కొన్నారు.

మద్యనిషేధాన్ని పట్టుదలతో అమలు పరచిన పక్షంలో తప్పక విజయవంతం కాగలదని ఆయన అన్నారు.

మద్యనిషేధం అమలులోలేని ప్రాంతాలకుకూడా మద్యనిషేధం వర్తింపచేయాలని కోరే ఎట్టి ఉద్యమాన్నీ ఐక్య కార్మిక బలపరచగలదని ఆయన అన్నారు.

బస్ కండక్టర్ నిజాయితీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

తుణుకు-గుంటూరుమధ్య ప్రయాణం చేస్తున్న ఆర్. టి. సి బస్సులో ఒక ప్రయాణీకుడు పోగొట్టుకున్న 600రూపాయల మొత్తాన్ని ఆ బస్ కండక్టర్ తాడేపల్లి గూడెం డిపోలో అప్పగించారు.

ఆకాశవాణి

బుధవారం 11-1-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో సై)

ఉ॥6-00 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వార్తాగోష్ఠి: 7-00 తెలుగులో వార్తలు 7-15 పురందరదాస కీర్తనలు టి. టి. సీత 7-45 శాస్త్రీయసంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జి. వి. శ్రీరాములు 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమ (విజయవాడనుండి రిలే) 1-00మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, లలిత సంగీతం 2-10ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 ప్రసార సమాప్తి

సా॥5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 లాల్ బహదూర్ శాస్త్రిపై ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-30 7-25 విరామ సంగీతం 7-30 భారత దర్శనం 7-35 చిత్రసీమ 7-45 కాలచక్రం జరుగుతున్న సంఘటనలు 7-55 విరామ సంగీతం; 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జోడ్ అమర్ సేవాకే రూపకం (తెలుగు) 9-50విరామసంగీతం 10-00 భారత్ మాతా బాసినీరూపకం(తెలుగు) 10-30 ఆంగ్లములోవార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన. అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలో సై)

సా॥5-30 నుండి రా॥10-40 వరకు శనివారములు మాత్రము

సా॥5-30 నుండి రా॥11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)

సా॥5-30 నుండి రా॥10-40 వరకు

89.42 మీ (3355 కిలో సై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥6-00 హైదరాబాద్ ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి

8-00 హైదరాబాద్ ఎ వరకు 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై) (హైదరాబాద్ మాత్రమే)

మ॥12-30 హైదరాబాద్ ఎ వరకు 2-10 డి. శేషగిరిరావు: పరోలిన్ 2-20 హైదరాబాద్ ఎ వరకు 2-30 ప్రసారసమాప్తి.

62.50 మీ (4800 కిలో సై)

సా॥5-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 9-20 విరామ సంగీతం (పల్లె నుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వరకు 10-40 వాతావరణ సూచన. అనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥6-00 వందేమాతరం. సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండిరిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45సూక్తిముక్తావళి (హైదరాబాద్ నుండిరిలే) 6-50బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరకు 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వరకు 9-00 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములోవార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పద్యపఠనం (హైదరాబాద్ నుండి) రిలే 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 పంటసీమలు 7-00తెలుగులోవార్తలు 7-15 ధన్యజీవి-శాస్త్రిజీ 7-30 శాస్త్రిజీకి శ్రద్ధాంజలి 7-40 ఈవెలపాట 7-45 లలిత సంగీతం 8-00 భారత్‌మాతా గ్రామ్ బాసినీ రూపకం (తెలుగు) 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 జోక్ అమర్ సేవాకే రూపకం (హైదరాబాద్ నుండి రిలే) 9-50 అమృత వర్షిణి ఎమ్‌బాల మురళీకృష్ణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 అనగణమన. ప్రసార సమాప్తి

జిల్లా ఆస్పత్రులకు త్వరలో స్పెషలిస్టుల నియామకం

హైదరాబాద్ జనవరి 9 (పి. టి. ఐ)

జిల్లా ఆసుపత్రులలోని నిపుణులను నియమించడం ద్వారా జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేకవైద్య సదుపాయాలు కల్పించాలని తలపెట్టినట్టు వైద్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నేడిక్కడ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ ఆరోగ్య సంస్థ కలసి ఏర్పాటు చేసిన పది రోజుల చర్చా గోష్ఠి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ లాల్, ప్రభుత్వం 132 సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్టు పదవులను సృష్టిస్తున్నదని చెప్పారు జిల్లా ఆసుపత్రులలో పోస్టు గ్రాడ్యుయేట్ అర్హతలు గల నిపుణులను నియమించాలుగవ ప్రణాళికా కాలంలో ఏ జిల్లా ఆస్పత్రులన్నిటిలోను నిపుణుల సహాయం అందుబాటులో ఉండేటట్టు చూడగలదని శ్రీ లాల్ అన్నారు.

ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ అనంతరామన్ చర్చాగోష్ఠికి ప్రారంభోత్సవం చేసారు. మైసూరు మహారాష్ట్ర ఢిల్లీ నుండికూడా ప్రతినిధులు చర్చాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

ప్రజారోగ్యశాఖ, వైద్యశాఖలను విలీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొన్నదని ఆయన చెప్పారు.

ఐతే ఈ రెండు శాఖలను విలీనం చేయడంతోనే సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

వైద్యం, ప్రజారోగ్యం విషయంలో దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా పురోభివృద్ధి చెందినదని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరకూ వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేటట్టు చూడటానికై చేయవలసిందెంతో ఉన్నదనిఅభివృద్ధిపథకాలన్నిటిలోను వైద్యానికి ప్రాముఖ్యం ఇవ్వాలని శ్రీ లాల్ అన్నారు.

వైద్యశాఖల డైరెక్టర్ డాక్టర్ ఎ. టి. ఎం భాదర్ అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ గులామ్ మహమ్మద్ వందన సమర్పణ చెసారు.

అమెరికా కొత్త ఉపగ్రహ ప్రయోగం

వాషింగ్టన్, జనవరి 9

రోజుకు 24 గంటలూ దేశాలమధ్య టెలిఫోను టెలివిజన్ టెలిటైప్ వగైరా సందేశాలను వ్యాపారరీత్యా రిలేచేసే మరొక ప్రసారాల ఉపగ్రహాన్ని అమెరికా జనవరి 11వ తేదీన ప్రయోగిస్తుంది. అమెరికా-దూరప్రాచ్య దేశాల మధ్య రిలేకు ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుంది.

అక్టోబరు 26న ప్రయోగించిన మరొక ఉపగ్రహం అనుకున్న కక్ష్యను చేరుకోజాలనందున అది రోజుకు ఎనిమిది గంటలసేపు మాత్రమే పని చేస్తున్నదని. కనుక ఇప్పుడు ఆ ఉపగ్రహం స్థానే ఈ కొత్త ఉపగ్రహాన్ని ఉంచుతారనీ అమెరికన్ కమ్యూనికేషన్స్ సెటెలైట్స్ కార్పొరేషన్(కమ్‌సెట్) ప్రకటించినది.

పీపా ఆకారంలో 192 పౌనుల బరువుండే ఈ కొత్త ఉపగ్రహాన్ని డెల్టా రాకెట్ చేత కేప్ కెనెడీ కేంద్రంనుంచి ప్రయోగిస్తారు. దీనిని పసిఫిక్ మహాసముద్ర ప్రాంతం పైన చాల ఎత్తున భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేలాగా ప్రయోగిస్తారు. ఇది ఎల్లప్పుడూ భూమి మీద ఒకే ప్రాంతంపైన ఉన్నట్టు కనపించే లాగా 28.000 ఎత్తున భూమి తన చుట్టూ తాను తిరిగే వేగానికి సమమైన వేగంతో తిరుగుతుంటుంది. అమెరికా హవాయి జపాను, ఆస్ట్రేలియాల మధ్య ఈ వ్యాపార రీత్యా వార్తల టెలివిజన్ దృశ్యాల టెలిఫోన్ సందేశాలను ఇది రిలే చేస్తుంది.

1965 మధ్యలో ప్రయోగించబడిన అర్లీబర్డ్ ఉపగ్రహం కంటే ఇదిపెద్దది మరింత శక్తికలది. అర్లీబర్డ్ ఈ ప్రపంచ సహకార సంస్థ నిర్వహిస్తున్నట్టిదే

ఫిబ్రవరిలో మరొక ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించనున్నట్లు కమ్‌సెట్ తెలిపింది

1968 నాటికి ఇటువంటి నాలుగుఉపగ్రహాలను భూగోళం చుట్టూఅక్కడక్కడ ఉంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసారాలు రిలే జరిగే ఏర్పాటు చేయాలని ఈ ప్రపంచ ప్రసార ఉపగ్రహాల వ్యవస్థ (ఇంటెలిసెట్) సంకల్పించింది.

గంటకు నూరుమైళ్ళు పోయే విద్యుత్ కారు

లండన్, జనవరి 9

గంటకు 100 మైళ్ళు పోయే ఎలక్ట్రిక్ మోటారుకార్ల తయారీ 1968 లో ప్రారంభమవుతుంది. ప్రారంభంతో ఈ మోటార్ కారుకు 12వోల్ట్-లెడ్-ఆసిడ్ బ్యాటరీలునాలుగింటిని అమర్చుతారు. తొలిదశలో ఈ మోటారు కారు గంటకు 60 మైళ్ళు పోతుంది. గంటకు 100 మైళ్ళు పోవడానికి అవసరమైన మార్పులు ఆ తరువాత జరుగుతాయి.

బెంగుళూరు మాచ్‌లో వెస్ట్ ఇండీస్ గెలుపు

బెంగుళూరు, జనవరి 9 (పి. టి. ఐ)

వెస్ట్ ఇండీస్ జట్టుకు, సౌత్ జోన్‌కు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు 94 పరుగుల తేడాతో గెలుపొందినది.

సౌత్ జోన్ జట్టు నేడు 62 పరుగులకే అంతా అవుటైనారు.

కడప కాల్వనుండి మరి 15వేల ఎకరాలకు నీటి సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, జనవరి 9

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ నెల 7వ తేదీన ఇక్కడకు వచ్చినప్పుడు, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, ఆయనను కలుసుకొని నంద్యాల ఆళ్ళగడ్డ తాలూకాలలో ఆదనపు ఆయకట్టుకు గాను కర్నూలు కడప కాల్వకు నీరు వదలవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

నంద్యాల తాలూకా [illegible] ప్రతినిధివర్గం శ్రీ వై. మధుసూదన రెడ్డి [illegible] శాసనసభ్యుడు ముఖ్యమంత్రి [illegible] కలుసుకొని ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ఆళ్ళగడ్డ నంద్యాల [illegible] తాలూకాలలో రాబీ పంటకు అదనంగా 15 వేల ఎకరాల భూమికి నీరు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రకటన

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

టైపురైటింగ్, షార్టుహ్యాండ్, కమర్షియల్ సబ్జక్టులు

6-4-1968 తేదీగల జి.ఓ.ఎమ్.ఎస్. 596 ఎడ్యుకేషన్‌లో అమోదించి, 15-9-1966 తేది ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించిన టైపు షార్టుహ్యాండు కలుపుకుని కామర్స్ గ్రూపులో సాంకేతిక పరీక్షల కాండక్టుకు వర్తించే సమీకృత నిబంధనలు. నిబంధ మొదలైన వాటిని 27-12-1966 తేదిగల జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 3048 ఎడ్యుకేషన్ ద్వారా ప్రభుత్వం సవరించినది

అందువలన 1967 మే పరీక్షలనుంచి నిర్వహించిన కామర్సు సబ్జక్టులో టైపు రైటింగు షార్టుహ్యాండు కలుపుకుని పరీక్షల సమీకృత నిబంధనలు మరియు స్కీము రద్దయినదనీ ఈ పరీక్షలు అప్పటినుంచి అమలులోవున్న నిబంధనలు, స్కీముల ననుసరించి నిర్వహించబడుతాయని అభ్యర్థులకు తెలియజేయడమైనది.

ఇతర వివరాలు కావాలంటే త్వరలో ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించబడే ఈ కార్యాలయపు ప్రకటనను చూచి తెలుసుకోవాలి.

(సం.) టి. ఆర్, దాస్
డైరెక్టర్
సాంకేతిక విద్య

తెల్లటి డెట్
శుభ్రముగా వుతుకుచూ తెల్లగా చేయును

తెల్లటి డెట్ మాత్రమే మీ తెల్లటి బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మీ రంగు బట్టలను ఎంతో శుభ్రముగాను వుతుకును.

Shipli'SOM. 11 Tel

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్-బొంబాయి

డాక్టర్ చౌహాన్‌ను గురించి కొంత మంది రోగుల మరియు డాక్టర్ల అభిప్రాయములు

డాక్టర్ యస్. వి. యెడ్‌లూర్, డాక్టర్ చౌహాన్‌గారిని గురించి ఇలా వ్రాస్తున్నారు: "నాకు కొత్త జీవితము ప్రసాదించినారు. నేను స్వయం డాక్టరునే. నా అనుభవము. నా బలహీనత, నాడీమండలముయొక్క చికిత్స చేసుకొనలేక పోయినాను. డాక్టర్ చౌహాన్‌గారు భద్రతగా మరియు మంచి రీతిగా నాకు చికిత్స చేసినారు. నాకు నవ జీవనము ప్రసాదించినారు." డాక్టర్ గారికి నా హృదయపూర్వకముగా అభివందనములు.

డాక్టర్ యస్. వి. యెడ్‌లూర్,
బాంబూర్.

హా! నాకు మొట్టమొదట తెలిసినట్లు అవుతే డాక్టర్ చౌహాన్‌గారు ఈలాంటి రోగులను బాగుచేయగలరు అంటే నేను ఇంత కష్టపడక పోవుదును. నేను చాలా రూపాయిలు పోగొట్టుకున్నాను. నాడీమండలము, బలహీనత, గుప్త రోగములను కూడా బాగు చేయును.

మీర్ దావూద్ అలి,
ఉస్మాన్‌పురా, లాడర్ ఘాట్, హైదరాబాద్ (ద)



చమత్కార్ చికిత్స:-డాక్టర్ చౌహాన్‌గారి ప్రఖ్యాతము పట్టణములో విని డాక్టర్ గారితోనే చికిత్స చేయించినాను. రోగములను రీతి బాగుగా మరియు నెమ్మదిగా బాగు చేయగలరు. నాడీ రోగములకు, బలహీనతకు ఔషధములు తెప్పించుకొని పరీక్ష చేసుకోండి. వీటి ప్రభావము చాలా బాగుగా ఉండును.

డాక్టర్ జి. డి. బిశ్వాస్ బహు,
బాడ్ రావిస్ట్రీట్-కలకత్తా

ప్రాణ త్యాగముచేత రక్షించినారు!

చాలా రోజుల నుంచి నేను నానా చెడు రోగముల చేత బాధపడ్డాను. ఆ రోగములు ఇవి: బలహీనత, నాడీ రోగము. వీటియొక్క చికిత్స మార్గము లేకుండెనట్లుగానే తోచెను. కాని డాక్టర్ చౌహాన్‌గారు వీటి నన్నింటినీ మరియు ముఖ్యమైనది ప్రాణత్యాగముచేత నన్ను రక్షించినారు.

యస్. గోష్‌బేగ్,
మల్లేపల్లి-హైదరాబాద్ (ద)

డాక్టర్ చౌహాన్‌ను గురించి నేను మరియు

ప్రణాళికారచనలో రక్షణ, విదేశాంగ విషయాల విస్మరణ

ఆచరణలో వైఫల్యాలకు కారణాలు వివరిస్తూ అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు సారాభాయ్ విమర్శ

అహమదాబాద్, జనవరి 9 (యు. ఎన్. ఐ)

దేశంలో సంభవిస్తే అన్ని కష్టాలకు ప్రణాళికలను ప్రణాళికా విధానాలను నిందించే స్వభావానికి అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ సారాభాయ్ విచారం వెలిబుచ్చారు. అన్నిలోపాలకు అనర్థాలకు ప్రణాళికలపై నింద మోపడ భావ్యంకాదని డాక్టర్ సారాభాయ్, నిన్నటిరోజున "ప్రణాళికల నిర్వహణపై" వర్ణాటుచేసిన ఉపన్యాసములను ప్రారంభిస్తూ ఇక్కడ చెప్పారు.

అహమదాబాద్ మేనేజ్‌మెంట్ ఎసోసియేషన్, అహమదాబాద్ ఎకనామిక్ ఎసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన ఈ ఉపన్యాసములు ఏర్పాటు చేయబడినాయి

ప్రణాళికా రచనతో సంబంధంగల వర్గాలు, రక్షణ ఉత్పత్తుల అవసరాలు, ఆర్థిక విధానాలు విదేశ వ్యవహారాలు మొదలైన పాటిపట్ల ఉపేక్ష వహించడంవల్ల ప్రణాళికలు వాస్తవికతకు భిన్నంగా ఉంటాయని డాక్టర్ సారాభాయ్ వక్కాణించారు ఈ మూడు రంగాలకు జాతీయాభివృద్ధితోనున్న హితసంబంధం వుంది ప్రస్తుతపు ప్రణాళికా వ్యవస్థలో గోచరించే గొప్ప లోపమిదే

మన విధానంలో స్వతః సిద్ధంగా వెలకొనిన వివిధ అంశాలను సమగ్రంగా పరిశీలించడం మిక్కిలి అవసరమని డాక్టర్ సారాభాయ్ వక్కాణించారు ప్రతిఐదు సంవత్సరాల కాలంలోను ఒకపర్యాయం కాటక పరిస్థితి ఏర్పడుతుందని గణాంకశాఖపట్టికలవల్ల వెల్లడౌతుంది. దీనికి భిన్నంగా ఒకపర్యాయం పంటలు అత్యధిక ప్రమాణంలో పండుతాయి ఆహార విధానాన్ని నిర్ణయించే సందర్భంలో ఈ అంశాన్ని పరిగణించడం అవసరం.

ప్రణాళిక విధానాలను అమలు పరచడానికి నిపాదాల అగత్యం లేదని డాక్టర్ సారాభాయ్ చెప్పారు. ఒక ప్రణాళికకు వ్యవసాయ ప్రణాళికయనీ పారిశ్రామిక ప్రణాళికయనీ నామకరణం చేయవలసిన అవసరంలేదు. అప్పుడప్పుడు మొలకెత్తే సమస్యలను ప్రణాళికలు పరిష్కరించడానికి ఐదుసంవత్సరాల కాలకంటె ఎక్కువ కాలవ్యవధి పట్టడం సహజం. పరిపాలనా సౌలభ్యం నిమిత్తం ప్రణాళికా కాలపరిమితి ఐదు సంవత్సరాలుగా నిర్ణయించబడింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ప్రారంభమయ్యే ప్రతి ప్రణాళికకు ఒక్కొక్క విషయాన్ని ప్రధానాంశంగా నిర్ణయించడం సాధ్యంకాదు. కాగా రోలింగ్ ప్రణాళికను రూపొందించవలసిన అగత్యం క్రమేపి అధికమౌతుందని డాక్టరు సారాభాయ్ పేర్కొన్నారు. ఈ పద్ధతాన్ని అనుసరించి రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో అమలు పరచవలసిన ప్రాజెక్టులు కూడా పరిశీలనకు వస్తాయి.

ప్రస్తుతం ప్రణాళికా రచన, పెక్కువర్గాలు నివేదించే అభ్యర్థనల సంకలనం వల్ల రూపొందుతుంది. కోర్కెల పరిమితిని తగ్గించడం, లేక నర్దుబాట్లు చేయడానికి బదులుగా, రాజకీయంగా కొన్ని నిర్ణయాలు చేయడానికి వీలైన ప్రత్యామ్నాయ సూచనలను రూపొందించడం

బ్రిటన్‌లో శిక్షణపొందే విదేశ విద్యార్థులకు రుసుము హెచ్చింపు

లండన్, జనవరి 9

బ్రిటిష్ విశ్వవిద్యాలయాలలోనూ సాంకేతిక కళాశాలల్లోనూ శిక్షణపొందే విదేశీ విద్యార్థులు చెల్లించవలసిన రుసుమును బ్రిటిష్ ప్రభుత్వం ఎక్కువ చేస్తున్నది.

క్రిందటి సంవత్సరం 31,000 మంది విదేశీ విద్యార్థులు చెల్లించిన రుసుము మొత్తం ఖర్చుకంటే పౌ 1 80 00 000 తగ్గినది ఈ కారణాన యీ సంవత్సరంయీరుసుమును ఎక్కువచేయవలసి వచ్చినది. రుసుమును ఎక్కువచేసిన తరువాతకూడా విదేశీవిద్యార్థులలో కొంతమందికి విద్యాసముపార్జన ధనసహాయము దక్కేటట్టు పద్ధతిఉంటుంది. ఈపద్ధతిన చేసేఖర్చు అయిదు సంవత్సరాలవాటికంటే ఇప్పుడుకాలాఎక్కువైనది విశ్వవిద్యాలయంలో శిక్షణపొందే విద్యార్థి ప్రస్తుతము సంవత్సరానికి పౌ 70లు చెల్లించుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరంనుంచి బ్రిటిష్ విశ్వవిద్యాలయాలలో శిక్షణపొందే విదేశీవిద్యార్థి పాలుకు పౌ 250లు చెల్లించవలసి ఉంటుంది ఈ శిక్షణ నిమిత్తం ఇదివరకేవేర్లు నమోదు చేసుకొనియున్న విదేశీ విద్యార్థులకు కొన్ని సౌకర్యాలనేర్పాటు చేస్తారు.

ఈరుసుమును ఇట్లా పెంచిన ఫలితంగా 1967-68లో ప్రభుత్వానికి పౌ 20 00 000ల ఖర్చు కలసి వస్తుందని అంచనా వూహించి సంవత్సరంలో పౌ 50,00,000ల ఖర్చు కలసివస్తుంది

తక్కువ నిడివితో ఎక్కువ వినోద ప్రద చలన చిత్రాలు

ప్రధాని ఇందిర సూచన

ఉదకమండలం, జనవరి 8 (యు.ఎన్.ఐ

భారతీయ చలనచిత్రాలు తక్కువ నిడివితో ఎక్కువ వినోదాన్ని సమకూర్చేవిగా ఉండాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ సూచించారు.

ఇందునగర్‌లో హిందుస్తాన్ ఫోటో ఫిలిమ్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీమతి ఇందిర ఈ మాటలు చెప్పారు

సినిమా పరిశ్రమతో మాజీ సమాచార, ప్రసారశాఖ మంత్రిగా తనకుగల సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ, భారతీయ చలన చిత్రాలు సుదీర్ఘంగా ఉంటాయి వాటిని చివరివరకూ చూడడానికి కూర్చోవడం సాధ్యంకాదు అని ఆమె చెప్పారు.

ప్రజలకు ఫోటోలపట్ల మక్కువ పెరుగుతున్న ఫోటో గ్రాఫర్ల కులం పెరుగుతున్న ఈ రోజుల్లో, పిలలను మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవడం అత్యావశ్యకం "అందరిలాగే బాబు కూడా ఫోటోగ్రఫీలో ఆసక్తిఉంది" అని ఆమె చెప్పారు.

రైల్వేలో రోజు కూలీ సిబ్బందికి కనీస సౌకర్యాలకై విజ్ఞప్తి

మజ్దూర్ సంఘసమావేశం తీర్మానం

సికింద్రాబాద్, జనవరి 8 (ఎ ఎన్.ఎస్)

దక్షిణ మధ్య రైల్వే కార్మికసంఘం ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జరిగిన రైల్వే ఉద్యోగుల సమావేశానికి సంఘ అధ్యక్షుడు శ్రీజి రాములు అధ్యక్షత వహించారు సమావేశంలో భారతీయ రైల్వే మజ్దూర్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ యం. నాగేశ్వరరావు ప్రసంగించారు. అనంతరం సమావేశ సభ్యులు ఈ కింది తీర్మానాలను ఆమోదించారు

దక్షిణ తూర్పుతరం రైల్వేల ఉద్యోగులకు కొత్త రైల్వేమండలంలో స్థానం కల్పిస్తున్నట్టుగా వాగ్దానపు పేర్ల రైల్వే వర్కుషాపులు కారణాలకు లోనుచేయడం రైల్వేలోని తదితరశాఖలఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు లేకుండా చేస్తున్నట్టు పేర్కొంటూ సమావేశం ఒక తీర్మానం చేసింది

రైల్వేలో రోజు వారి వేతనంపైపని చేయుసిబ్బందికి యు విపారం దుస్తులు సక్రమంగా యివ్వాలని వారికి కనీససౌకర్యాలు కల్పించాలనిరైల్వే అధికారులను కోరుతూ మరో తీర్మానం చేసింది.

రిపబ్లిక్ దినోత్సవాలకు బ్రిటిష్ కెడెట్లు

లండన్ జనవరి 9

న్యూఢిల్లీలో జనవరి 26న జరిగే రిపబ్లిక్ దినోత్సవ విద్యాసాలకు బ్రిటిష్ త్రివిధ దళాలకు చెందిన ముగ్గురుకెడెట్లు భారత ప్రభుత్వ ఆహ్వానితులుగా హాజరవుతారు

ఇండియాకు వళ్ళనున్న బ్రిటిష్ కెడెట్ల పేర్లిని కెడెట్ రాబిన్ పార్కర్ - నౌకాదళం - ఎల్ స్పీ - కెడెట్ మార్క్ కోర్ బట్ బర్బర్ - సైన్యం - బర్క్ మైర్ - కెడెట్ పాల్ రాబిన్సన్ రాయల్ వైమానికదళం - వింగ్ కమాండర్ - కెడెట్ల వయస్సు 20 సంవత్సరాలు. జనవరి 20న వీరు న్యూఢిల్లీ చేరుకుంటారు

భారత నేషనల్ కెడెట్ కోర్ చేసిన ఏర్పాటు ప్రకారం న్యూఢిల్లీలో రిపబ్లిక్ ఉత్సవాల తరువాత వీరు భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

సమితి జనరల్ అసెంబ్లీ 21వ సమావేశాలు

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 21వ సమావేశం పూర్తయింది. చర్చనీయాంశాల్లోని దాదాపు అన్ని అంశాలు గట్టి పోరాటమధ్య నిర్ణయింపబడ్డాయి ప్రజల సర్వసత్తాధికార హక్కులనూ ఐక్యరాజ్యసమితి చార్టర్ మానాదిగా ఉల్లంఘిస్తూ అంతర్జాతీయ సంబంధాలలో నిరంకుశ విధానాన్ని హింసా విధానాన్ని ప్రవేశపెడుతున్న సామ్రాజ్యవాద శక్తులను సోషలిస్టు దేశాలు అనేక ఆసియా ఆఫ్రికా దేశాల అండదండలతో యెదిరించాయి.

"రాజ్యాలఅంతరంగిక వ్యవహారాల్లో జోక్యం అనుమతి పరానిదనే విషయం గురించిన ఆదేశాల స్పష్టత్వం. సర్వసత్తాధికారాల పరిధుకుగల సంబంధించిన ప్రకటన అమలు గురించి" సోవియట్ చికాకు కల్పించాయి. సర్వసత్తాధికార రాజ్యాలలో విధ్వంసక చర్యలకు, జాతీయ విముక్తి ఉద్యమాలపై దండన చర్యలకు స్థావరాలయిన యీ సైనిక స్థావరాలు ఐక్యరాజ్యసమితిలో ఖండించబడ్డాయంటే వారికి చికాకు కలగడం సహజమే. అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడడంలో యీ సమస్యయొక్క ప్రాముఖ్యాన్ని దృష్టిలో వుంచుకొని, ఇది 18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘంలో మళ్లీ చర్చింపబడుతుంది.

సోవియట్ దేశం చొరవతో అసెంబ్లీ సమావేశం "అణ్వాయుధ వ్యాప్తి నిరోధంపై ఒడంబడికి జరుగుతానికి ఆవరోధం కల్పించే చర్యలను రాజ్యాలు పరిత్యజించాలి" అన్న సమస్యను పరిశీలించి. అణ్వాయుధ వ్యాప్తికి ప్రత్యక్షంగానీ పరోక్షంగానీ దోహదపడే చర్యలను పరిత్యజించాలని అన్ని రాజ్యాలకు ఒకతీర్మానంలో పిలుపునిచ్చింది. యూరోపులో భద్రతను చెకూర్చడానికి జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ లోతలయెత్తుతున్న ప్రతికార వాదనకులకు అణ్వాయుధాలు నేతక్కకుండా చూడడం చాలా ముఖ్యమయిన విషయం

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 21వ సమావేశంలో సోవియట్ దేశంతోపాటు యితర సోషలిస్టు దేశాలు కూడా చురుకయిన పాత్రను వహించాయి. వర్తమాన వేడియా కారణంగా జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ సంబంధాల్లో బలప్రయోగాన్ని నిషేధించి ఒకరాజ్యం మరొక రాజ్యంమీద దాయి ధాడిని జరపడాన్ని అంతర్జాతీయ న్యాయచట్టం ఉల్లంఘనగా పేర్కొన్నది. హంగరీ తీసుకొన్న చొరవ కారణంగా అసెంబ్లీ సమావేశం రాజకీయ, విప్లవ క్రియ అయుధాల ప్రయోగం అనుమతింపరాని విషయం అంటూ అన్ని రాజ్యాలకూ గుర్తుచేసింది దక్షిణ వియత్నామ్ దేశ పౌరులపైన విషవాయువులనూ రాసాయనిక అయుధాలనూ ప్రయోగిస్తున్న అమెరికా దురాక్రమణ దాడులపైన యీ తీర్మానం గట్టి దెబ్బ తీస్తున్నది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 21వ సమావేశంలో స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు కూడా ప్రముఖ పాత్ర వహించారు. వలస పెత్తందారీ సమస్యలను పరిష్కరించాలంటే పోర్చుగీసు వలస పెత్తందారుకూ స్మిత్, వోర్స్టర్‌లకు జాత్యహంకార పరిపాలనకూ అండదండలు యిస్తున్న అమెరికా - బ్రిటన్, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ లెలియం, తదితర పాశ్చాత్య దేశాల గుత్త పెట్టుబడిదార్ల ప్రతిఘటనను యెదుర్కొనడం ప్రధానమావసరం అని వారు వొక్కి చెప్పారు. వలస దేశాలకూ, ప్రజలకూ స్వాతంత్ర్యం ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం అమలు జరగకుండా ప్రతిబంధకాలు కల్పిస్తున్న విదేశీ గుత్త పెట్టుబడిదారుల కార్యకలాపాల సమస్యను ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 22వ సమావేశంలో చర్చనీయాంశాల్లో నిర్ణయించడానికి అంగీకరింపబడినది నైరుతి ఆఫ్రికా విషయంలో నానాజాతిసమితి దక్షిణఆఫ్రికాకుఇచ్చిన మేండేటు రద్దుచేయడానికి అసెంబ్లీ21వ సమావేశం నిర్ణయించింది. నైరుతి ఆఫ్రికా సమస్యను గురించి పరిశీలించడానికి 1967 ఏప్రిల్ మాసంలో జనరల్ అసెంబ్లీ సమావేశం జరుగుతుంది.

ఆఫ్రికా రాజ్యాలు ఏర్పడి చేయడంవల్ల బ్రిటిష్ ప్రభుత్వం తప్పనిసరిగా దక్షిణ రొడీషియాకు నూరెకు పరిపూర్ణ స్వాతంత్ర్యం నిషేధానికి అంగీకరించవలసి వచ్చింది కాని ఐక్యరాజ్యసమితి తీర్మానాలు కాగితాల మీద మాత్రమే వుండేటట్లు చేయడానికి పాశ్చాత్య రాజ్యాలు తాము చేయగలిగినదంతా చేస్తాయి

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతి తడవా ప్రవేశపెట్టబడుతున్న ప్రతి కీలోపేయబడుమా వచ్చిన తీర్మానాలు యీ తడవకూడా లోనిపేయబడ్డాయి ఐక్యరాజ్య సమితిలో వైట్ ప్రజారిపబ్లిక్‌కు దాని న్యాయమైన స్థానంలభించకుండా అమెరికా, దానిమిత్రదేశాలుచేశాయి ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ప్రధాన సూత్రాలపైనఅని దాడి ప్రారంభించాయి. ఐక్యరాజ్య సమితి సాయుధబలాలను చేకూర్చడం చేతిక్రింద వుంచుకోవడం వాటికి డబ్బు ఖర్చుపెట్టడానికి అంగీకరించిన హక్కును భద్రతా సంఘంనుండి జనరల్ అసెంబ్లీకి మార్చడానికి కెనడా తీయారు చేసిన ఒకతీర్మానాన్ని ప్రత్యేక రాజకీయ సంఘం ఆమోదించేటట్లు చేశాయి కాని సోవియట్ దేశం ఫ్రాన్సు మరికొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకించడంవల్ల జనరల్ అసెంబ్లీ యీ తీర్మానాన్ని తోసివుచ్చింది.

ఐక్యరాజ్యసమితి భవిష్యత్తు శాంతిస్థాపనాధికారంవల్ల గౌరవం, స్వాతంత్ర్యాలకోసం పోరాడుతున్న దేశాలు చురుకుగా పనిచేయడంవల్ల ఆధారపడివుంటుందని జనరల్ అసెంబ్లీ 21వ సమావేశం మరొకసారి రుజువుచేసింది.

ఎన్. లాగోవ్, వై. రొమన్త్సోవ్

దేశం చేసిన ప్రతిపాదన మీద తీవ్ర వాదోపవాదాలు జరిగాయి

దక్షిణ వియత్‌నామ్‌లో యుద్ధం మూలంగా, ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాల అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం కల్పించుకొంటున్న మూలంగా ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా యీ సమస్య యొక్క ప్రాముఖ్యం గురించి సమయోచితత్వం గురించి ప్రతినిధులు నొక్కి చెప్పారు.

ఈ సమస్య విషయం [illegible] మోదీ పడిన తీర్మానాన్ని సోవలిస్టు దేశాల కొన్ని ఆసియా దేశాల ప్రతినిధులు అమెరికా ఆగ్నేయఆసియాలో ప్రవంచవు యితర ప్రాంతాల్లో అనుసరిస్తున్న దురాక్రమణ రాజకీయ విధానం ఖండనగా పేర్కొన్నారు

ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాల్లోవున్న విదేశీ సైనిక స్థావరాల రద్దు సమస్యమీద అనేక చర్చలు అనేక పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులకు

ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్నట్టుబర్క్వి విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 9 (యు. ఎన్. ఐ)

పదివేలమంది సభ్యులు గల రాష్ట్ర హోమ్ గార్డ్స్ సంస్థను వెంటనే కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంచడం మిక్కిలి అవసరమని కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి బక్షీ ఘులామ్ మహమ్మద్ నిన్నటిరోజున చెప్పారు

మాజీ ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ పై అభిప్రాయం వెలిబుచ్చారు. సాధిక్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్నంతటినీ ఎన్నికలఅవసరాలకు వినియోగించుకొంటూందని ఆయన ఆరోపించారు

ప్రణాళికా కార్యక్రమాల ప్రచారానికై ప్రధానంగా ఉద్దేశించబడిన ఫీల్డు సర్వే సంస్థను ప్రభుత్వం ఎన్నికల ప్రచారానికై వినియోగిస్తుందని కూడా బక్షీ ఆరోపించారు.

ఈ సంస్థకు చెందిన జీపు కార్లను అధికార పార్టీ ఉపయోగించుకొంటూందని ఆయన చెప్పారు. కాశ్మీర్ లోయలో దట్టమయిన మంచు విస్తరించిన ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఎన్నికల ప్రచారానికై సుదూర ప్రాంతాలలోని గ్రామాలకు జీప్ కార్ల సహాయంతో వెళ్ళగలుగుతూంది

శీతాకాలపు మంచు కెడదా తొలగే పర్యంతం పబ్లియల్ నెల ద్వితీయార్థం వరకు ఎన్నికలను వాయిదా వేయాలని ప్రారంభంలో నేషనల్ కాన్ఫరెన్స్, జనసంఘ్ ప్రజాసోషలిస్టు పార్టీ చేసిన అభ్యర్థనను బక్షీ పునరుద్ఘాటించారు.

నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఎన్నికలలో గెలుపొందే అవకాశములను గురించి ప్రశ్నించగా రాష్ట్ర అసెంబ్లీకి గల 78 స్థానాలలో ఒక స్థానానికి మాత్రం అభ్యర్థిని నియమిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పార్టీ ఇప్పటివరకుప్రకటించినఒకేఒక అభ్యర్థి వకాల్తి ఎల్ పా బ్రిస్తాం

స్పేక్ట్రోస్కోపి మహాసభ ప్రారంభం

బొంబాయి జనవరి 9 (యు ఎస్. ఐ)

స్పెక్ట్రోస్కోపి శాస్త్ర వ్యవహారాలపై అంతర్జాతీయ మహాసభకు అణుశక్తి సంస్థ చైర్మన్ డాక్టర్ విక్రమ్ సారాభాయ్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

భద్రతా మండలిలో భారత ప్రతినిధిగా పార్థసారథి

న్యూఢిల్లీ, జనవరి 9 (యు. ఎన్. ఐ.)

భద్రతా మండలిలో భారతప్రతినిధిగా సమితిలోని భారతశాశ్వత ప్రతినిధి శ్రీ పార్థసారథినే కేంద్రప్రభుత్వం నామినేట్ చేసినట్లు అధికారికంగా తెలియవచ్చినది.

ఐతే భద్రతామండలిలో ప్రధానమైన సమస్యలు చర్చకు వచ్చినప్పుడు విదేశవ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా ఇండియా ప్రతినిధిగా చర్చలో పాల్గొంటారు.

రాజస్థాన్‌లోని 23 జిల్లాలలో కరువు పరిస్థితులు

జయపూర్ జనవరి 9 పి.టి.ఐ

రాజస్థాన్‌లో 23 జిల్లాలలోని 9,వేల గ్రామాలు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.

కరువు ప్రాంతాలలో సహాయక చర్యలు గైకొనడానికై ఏర్పాటుచేసిన కలెక్టర్ల సమావేశంలో ఆహార మంత్రి శ్రీ బాదూరామ్ విద్యా ఈ విషయం చెప్పారు ఇంత వరకు 16 జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించామని మిగిలిన జిల్లాలలోని పరిస్థితులపై నివేదికలను పరిశీలిస్తున్నామనియనచెప్పారు

ప్రభుత్వం గైకొంటున్న సహాయక చర్యలను గూర్చి మంత్రి వివరించారు. రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలో ఉన్నారు.

సాధిక్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని యావత్తూ ఎన్నికల అవసరాలకై వినియోగిస్తూందని కేంద్ర నాయకులకు తన పార్టీ ఇదివరకే ఫిర్యాదు చేసిందని ఆయన తెలిపారు

కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకొంటేతేగాని రాష్ట్రంలో స్వేచ్ఛగాను న్యాయంగాను ఎన్నికలు జరగడం సంభవం కాదనే అభిప్రాయం ఆయన వెలిబుచ్చారు.

భారతదేశంలోనుసంఘటితమైనఅన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలో తొలిసారిగా పాల్గొంటున్నారు. ప్రజాస్వామ్యంలో కాశ్మీర్ లో జరిగే ఎన్నికల తీరు తెన్నులను పరిశీలించడానికి యావత్ప్రపంచం నిరీక్షిస్తూందని బక్షీ చెప్పారు.

ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 9

ప్రజాస్వామ్యంలోను ప్రజాస్వామ్య జీవిత విధానంలోను విశ్వాసంలేని వారికి ప్రజలు తమ ఓటును వేయకూడదని కేంద్ర ఆర్థిక శాఖమాజీ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు విజ్ఞప్తిచేశారు.

శ్రీ మొరార్జీ నగరానికి చేరిన వెంటనే ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారోద్యమం ప్రారంభిస్తూ, దేశాన్ని నిరవధికంగా పరిపాలించడానికి కాంగ్రెసుకు మాత్రమే గుత్తాధికారం ఉన్నదన్న అభిప్రాయపడ కూడదని అట్టి హక్కుతమ పార్టికే ఉన్నట్టుకాంగ్రెస్ ఆరోపించుకోవడంలేదనీ చెప్పారు

అభివృద్ధిని పాదించడానికి దేశం ప్రజాస్వామ్యాన్ని స్థిరీకరించిందని దేశంలో ప్రతి ఒక్కరికిని కొన్ని మౌలిక హక్కులు, స్వేచ్ఛవుంటే తేగాని దేశం అభివృద్ధి పొందలేదని తాము విశ్వసిస్తున్నామని శ్రీ దేశాయ్ చెప్పారు "ప్రజాస్వామ్యంలో విశ్వాసంలేనివారికి మీరు వోటు వేసినట్లయితే ప్రజాస్వామ్యవిచ్ఛిత్తికి మీరు దారిమలను తెరచినట్లౌతుందని" ఆయన అన్నారు

కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో ఆంధ్రప్రదేశ్‌లో గెలుపొందినదానికి ఏలాటి సందేహం లేదని శ్రీ దేశాయ్ వక్కాణించారు. రాష్ట్రంలో కాంగ్రెసుకు 80 శాతానికి పైగా సీట్లు లభించగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

కొద్దిపాటి విభేదాలు ఉన్నప్పటికీ కొన్నిఇతర రాష్ట్రాలలోవలెకాంగ్రెసుకు పోటీ సంస్థలు లేవని ఆయన అన్నారు. కొందరు నాయకులమధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడినప్పటికీ వాటిని విస్మరించాలనీ ఐకమత్యానికి కృషిచేయాలనీ ఆయన ఉద్యోగిచారు

కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి ప్రజలకు కాంగ్రెస్ విజయాలను వివరించాలని ఆయన చెప్పారు

కాంగ్రెస్ నిర్ణయించిన ప్రజాస్వామ్య విధానంలో ప్రతిపార్టీ ప్రతివ్యక్తీ ఎన్నికలలో పోటీ చేయడానికి సమానావకాశములు ఉన్నవి

ఇతరపార్టీలు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ వ్యతిరేకిస్తూందనేవిమర్శను గురించి శ్రీ దేశాయ్ ప్రస్తావించి ఈ ఆరోపణ వాస్తవికతకు విరుద్ధమైనదని చెప్పారు

కాంగ్రెస్ ఎల్లప్పుడును పేద ప్రజలకే ప్రాతినిధ్యం వహిస్తూందని శ్రీ దేశాయ్ వక్కాణించారు.

అన్ని మతాలను సమదృష్టితో గౌరవించడమే తమ లక్ష్యమని అందువల్ల సెక్యులర్ విధానానికి, అమలుకు కట్టుబడి వుందని శ్రీ దేశాయ్ పేర్కొంటూ జనసంఘ్ చేసే ఆరోపణను ఖండించారు.

పథకాలు శ్రీరాజు తదితర నాయకులు ప్రసంగించారు

ఈ నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కార్మికమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రారంభంలో శ్రీ మొరార్జీ దేశాయ్‌కి స్వాగతం చెప్పారు. సికిందరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బాకర్ అలీ మీర్జా ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తదితర స్థానిక నాయకులు హాజరైనారు

నేడే సికిందరాబాదులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

హైదరాబాద్ జనవరి 9 (ఎ.ఎన్.ఎస్)

సికిందరాబాదులో కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ నెల 10వ తేదీ సాయంత్రం 6-15లకు సికిందరాబాదు మోండాబజారులో జరిగే బహిరంగ సభలో ప్రారంభోత్సవం చేస్తారు సికిందరాబాదు లోక్ సభ అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీయుతులు బాబర్ అలీమీర్జా కె. ఎస్. నారాయణ పోటీచేస్తున్నారు

లాల్ బహాదుర్ శాస్త్రి ప్రథమ వర్ధంతి

ఎమ్మిగనూర్, జనవరి 9

స్వర్గీయ ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ప్రథమ వార్షిక వర్ధంతి సందర్భంలో కలేవుకుంట గ్రామంలో బుధవారంనాడు జరిగినసభలో ఫీల్డుపబ్లిసిటీ శాఖాధికారి శ్రీ యస్ సుబ్బారావు ఉపన్యసిస్తూ లాల్ బహాదుర్ శాస్త్రి అడుగుజాడలే గ్రామీణ ప్రజలకు శిరోధార్యమని చెప్పారు ప్రపంచంలో ఏ రాజకీయవేత్త కూడా స్వర్గీయ శాస్త్రి వలె ప్రజల విశ్వాసాన్ని పొందలేదని ఆయన అన్నారు భారత - పాకిస్తాన్ పోరాటం వ్యక్తపరచిన నిర్భయము సాహసము ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపబడగలదని ఆయన చెప్పారు

స్వర్గీయ శాస్త్రి దేశానికి చేసిన అమూల్య సేవను శ్రీ సుబ్బారావు ప్రస్తుతిస్తూ తోహోర్లు అర్పించారు. దేశానికి ఆయన సేవ అత్యంతావసరమైన సమయంలో ఆయనను కోల్పోయిన దురదృష్టానికి శ్రీ సుబ్బారావువిచారం వెలిబుచ్చారు.

ఆటు పిమ్మట స్వర్గీయ శాస్త్రి జీవిత ఘట్టాలు వివరించే తీర్మానాలు చేశారు.

శంకరాచార్యుల దీక్షా పరిణామాలకు వారి అనుయాయులే బాధ్యులు

మొరార్జీ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 9

పూరీపీఠాధిపతి జగద్గురువు శ్రీ శంకరాచార్యులకు దురదృష్టవశాత్తు ఏఖవాంఛనీయమైన ప్రమాదం సంభవించినప్పటికీ చేటికి 60 రోజుల మందు కలిగిన నిరాహారదీక్ష జరుపుతున్న స్వామిజి దీక్షా విరమణ చేయకూడదని వారిని ప్రోత్సహిస్తున్నవారే భావి పరిణామాలకు సంపూర్ణమైన బాధ్యత వహించవలసి వుంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు స్పష్టీకరించారు" కాంగ్రెసే గాని ప్రభుత్వంగాని ఎంత మాత్రం బాధ్యత వహించదని కూడా ఆయన చెప్పారు

మాజీ ఆర్థికమంత్రి హైదరాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తూ, ఉపన్యాసంలో విశేషభాగం గోవధకు సంబంధించిన వాస్తవిక సమస్యలను వివరించారు.

గోవధను శీఘ్రంగా నిషేధించాలని త్రికరణశుద్ధిగా కాంక్షించి పూరీపీఠాధిపతి జగద్గురువు శ్రీ శంకరాచార్యులు నిరాహారదీక్షనుప్రారంభించివుండవచ్చునని శ్రీ మొరార్జీ చెప్పారు. కాలికొందరు వ్యక్తులు ఈ సంఘటనను రాజకీయ ప్రయోజనాలకై వినియోగించుకోదలచి 'దీక్షను విరమించకూడదని స్వామిజీని ప్రోత్సహిస్తున్నారని' మొరార్జీ దేశాయ్ వక్కాణించారు కొందరు ప్రాణాలను అర్పిస్తేగాని కేంద్రప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం గైకొనదని వారు చెపుతున్నట్టు కనపడుతుంది.

ఇంతవరకు గోవధ నిషేధాన్ని అమలు పరచని రాష్ట్రాలలో ఇటువంటి ఆందోళన సోద్యమం ప్రారంభం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తూందని శ్రీ దేశాయ్ చెప్పారు. గోవధ నిషేధ శాసనాన్ని అమలు పరచాలని ఇటువంటి నిషేధ శాసనం ఒక శతాబ్ది కాలంనుండి కాశ్మీర్ లో అమలులో ఉన్నది. దేశంలోని 16 రాష్ట్రాలలో, 11 రాష్ట్రాలు ఇదివరకే శాసనాన్ని రూపొందించివుయి. ఇతర రాష్ట్రాలుకూడా గోవధ నిషేధ శాసనాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తూంది.

గోవధ సమస్య, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం కాబట్టి, కేంద్రప్రభుత్వం శాసనాన్ని రూపొందించడం సాధ్యంకాదని శ్రీ దేశాయ్ వివరించారు.

జాతీయ సమస

జూన్‌లో ఇంజినీరింగ్ కాలేజీ విజయపురికి మార్పు

హైదరాబాద్, జనవరి 9 యు ఎన్.ఐ.

ప్రస్తుతం నగరంలో నిర్వహిస్తున్న వాగార్జునసాగర్ ఇంజినీరింగ్ కాలేజీని వచ్చే విద్యా సంవత్సరంలో నాగార్జునసాగర్ వద్దనున్న విజయపురి పట్టణానికి తరలిస్తారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం తిరిగి జనవరి 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్షేత్రంలో జరుగుతుంది. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ 1967-68 సంవత్సరం బడ్జెట్ అంచనాలను గురించి స్థాయీసంఘం సిఫార్సులను ఈ సమావేశం పరిశీలిస్తుంది.

(సం) కార్యదర్శి

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
తేదీ: 9-1-1967

బహిరంగ నోటీసు

హైదరాబాద్ జిల్లా హైదరాబాద్ పశ్చిమతాలూకా గొల్లపల్లి కలాన్ గ్రామంలో 6వ సర్వేనెంబరులో భాగంగావున్న 5 ఎకరాల భూమిని సికిందరాబాద్ లాల్‌బజార్ వాస్తవ్యులైన శ్రీ తురాయి శంకరయ్య నుంచి కొనడానికి సికిందరాబాద్ సోదరులైన 56/57 నెంబరు ఇంటి వాస్తవ్యులైన వాక్లయింటు శ్రీ బల్‌రామ్ తులసీదాస్ ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భూమికి సరిహద్దులు ఉత్తరమున-10 అడుగుల రహదారిని వదిలిపెట్టడానికి మెసర్స్ గియాన్‌చంద్ లక్ష్మణ్‌దాస్ యొక్క రామ్‌చంద్ తదితరుల స్థలానికి దక్షిణంవైపున అమ్మకందారు విడిచిపెట్టవలసిన 6వ సర్వేనెంబరుగల స్థలం. దక్షిణమున:- మూల శాయన్న, టి. శంకరయ్య, బి. బాలమ్మ గార్లకు చెందిన 4 5 6 సర్వేనెంబర్లుగల స్థలం. తూర్పున:- మూల శాయన్న, టి. శంకరయ్య, బి. బాలమ్మ గార్లకు చెందిన 6.8 సర్వేనెంబర్లుగల స్థలం; పడమరన:- రోడ్డు.

పైన తెలిపిన భూమిపై ఎవరికయిన ఏ విధమయిన హక్కులయినావుంటే ఈ అమ్మకం వ్యవహారంపై అభ్యంతరాలుంటే, వాటిదిగువ సంతకం చేసిన వారికి 7 రోజులలోగా తెలియచేయాలి. గడువు తర్వాత వచ్చే అభ్యంతరాలు చెల్లవు. తర్వాత నార్మయిటు వ్రాతకోతలు పూర్తిచేసుకుంటారు.

వి. బి. ఎల్. నరసింహారావు
డి. హనుమంతరావు
సి. బాలగోపాల్
ఎ. ఎస్. శేషాచల మొదలియార్
అడ్వొకేట్లు
2541, రాష్ట్రపతిరోడ్,
సికిందరాబాద్,
ఫోన్: 76201.

(ఆర్-4162)

కొనుగోలుదార్లకు హెచ్చరిక

ఖప్రగ్రామంలో 321/6 సర్వేనెంబరులో ఆగ్నేయ దిశగా వున్న రెండు స్థల ఎకరాల స్థలాన్ని, తన కుటుంబానికి సరాలకై నాక్లయింటు కునిగూడెం వాస్తవ్యులు పట్టెదత్తయ్యకు విక్రయించడానికి, మేడ్‌చల్ తాలూకా కునిగూడెం వాస్తవ్యులు సింగిరెడ్డి సత్తయ్య లింగయ్య కుమారుడు) 13-7-1966న ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భూమికి సరిహద్దులు ఉత్తరమున పడమరన విక్రయదారుని భూమి. దక్షిణమున బాలిరెడ్డి స్థలం తూర్పున ప్రభుత్వస్థలం. చెప్పుకోతగిన మొత్తాన్ని విక్రయదారునికి అడ్వాన్సు కూడా చెల్లించడమైనది. ఆ రోజు నే నాక్లయింటు స్వాధీనం చేయబడినది. అందువలన సదరు భూమి నాక్లయింటు హయాంలో వున్నది.

ఈ కారణంగా సదరు 321/6 సర్వేనెంబరులో వున్న స్థలాన్ని కొనదలచిన వారు, ఇప్పుడు అమలులో వున్న ఒప్పందాన్ని, నాక్లయింటు హక్కును గుర్తించి జాగ్రత్తగా మెదలగలరని హెచ్చరించడమైనది. ఈ ప్రకటన వెలువడిన తర్వాత కూడా సదరు సింగిరెడ్డి సత్తయ్యతోగాని మరెవరితోనయినా గాని సదరు భూమి విషయంలో వ్యవహారాలు జరిపి ఒప్పందాలు చేసుకుంటే వాటికి నాక్లయింటుబాధ్యత ఏదీకూడా వుండదని వాటివల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులకు బర్తులకు వారే బాధ్యులగుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

6995, కలానీగూడా,
సికిందరాబాద్
తేదీ 6-1-1967

(సం) ఎమ్. సూర్యగుప్త
అడ్వొకేట్

(S.K.P.)

వాణిజ్యభూమి

బొంబాయిస్టాక్ మార్కెట్‌లో నేషనల్ రేయాన్స్, ఇండియన్ ఐరన్స్ షేర్ల ధర పెరుగుదల

బొంబాయి జనవరి 9

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో గత వారాంతంలో ఉన్న పెరుగుదల ధోరణి నేడు కూడా కొనసాగినా హెచ్చు స్థాయిలో తర్జనల చూపడంతో పెక్కు కంపెనీల వాటాలలోని ఈ పెరుగుదల కొంత కోతపడింది. ప్రారంభ దశలోనే హెచ్చుస్థాయిలో షేర్ధరలు క్రమేణా మరింత పెరుగుదల చూపాయి ముఖ్యంగా ఈ పెరుగుదల స్టాండర్డు, సెంచరీ, నేషనల్ రేయాన్స్ ప్రీమియర్ ఆటో అసోసియేటెడ్ సిమెంట్స్ ఇండియన్ డైస్టఫ్, జాతా ఆయిల్స్ వాటాలలో బాగా కనపడింది అయినా ముగింపు ధరలు తగ్గుదల చూపి మిశ్రమ ధోరణిలో ఉన్నాయి.

స్టీల్స్‌లో జాతాఆర్డినరి 150-50 వద్ద మార్పులేకుండా ముగియగా ఇండియన్ ఐరన్స్ 80-05కి పెరిగింది.

చెక్ స్టయిల్స్‌లో సెంచరీ మిల్స్ 601-00కి పెరిగి చివరకు 3-00 తగ్గుదలతో 595-00వద్ద ముగిసింది. స్టాండర్డ్ వాటాలలో 399-50 వద్ద వేరాలు జరిగినా చివరకు 7-00 తగ్గుదలతో 386-00 వద్ద ముగిసింది. బొంబాయి డైయింగ్స్ 51-00కి పెరిగి 50-00వద్ద ముగియగా కోహినూర్ 237-50కి స్వల్పగా పెరిగి 166-00కి స్వల్పగా పెరిగాయి.

మిశ్రమజాబితాలో జాతాఆయిల్స్ 1-30 పెరిగి 52-50 వద్ద ముగియగా నేషనల్ రేయాన్స్ ఒక్కసారిగా 472-00కి పెరిగిచివరకు 8-50 పెరుగుదలతో 467-00 వద్ద ముగిసింది. వోల్టాస్ 223-50కి ప్రీమియర్ ఆటో 81-00కి అసోసియేటెడ్ సిమెంట్స్ 145-00కి స్వల్పంగా పెరిగాయి జాతా ఇంజనీరింగ్స్ 2-50 తగ్గి 235-50 వద్ద ముగిసింది. (అంతకుపూర్వం 289-00 వద్ద వేరాలు జరిగాయి) ఇండియన్ డైస్టఫ్ 292-00 వద్ద చెప్పుకోతగిన చివరకు 2-00 తగ్గి 226-00 వద్దముగిసింది. హిందుస్తాన్ మోటార్స్ 17-16కి తగ్గగా గ్వాలియర్ రేయాన్స్ 29-80కి జాతా కెమికల్ 19-20కి బొంబాయి బర్మా 46-70కి స్వల్పంగా పెరగగా ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 318-00వద్ద సింథియాస్టిక్స్ 14-32 వద్ద మార్పు లేకుండా ముగిసాయి.

ముగింపు ధరలు (జనవరి 9)

స్టీల్స్:- జాతాస్టీల్ ఆర్డినరి (150-50; ఇండియన్ ఐరన్స్ 80-05

చెక్ స్టయిల్స్ - బొంబాయి డైయింగ్స్ 50-00 సెంట్రల్ ఇండియా 47-00. సెంచరీ మిల్స్ 595-00. ఇండియా యునైటెడ్ ఆర్డినరి 4-60 ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-12 కోహినూర్ 237-50 స్టాండర్డు 386-00 స్వల్పగా 166-00

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ (145-00) బేలాపూర్ సుగర్స్ 185-00; బొంబాయి బర్మా పాత 46-70 బి. బి. పెట్రోలియం 1-60; ఇండియన్ కాపర్ 2-68; నేషనల్ రేయాన్స్ 467-00; హిందుస్తాన్ మోటార్స్ 17-16; ప్రీమియర్ ఆటో 81-00; ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 288-00. సిండియా 14-32; జాతా కెమికల్ 19-20; జాతా లోకోమోటివ్ 235-50, వోల్టాస్ 223-50 ముకుంద్ ఐరన్ 19-12; అటాస్ 136-25. జాతా మిల్స్ 34-50, ఒరిస్సా సిమెంట్స్ 10-84. శివరాజ్‌పూర్ 15-00. జాతా ఆయిల్స్ 52-50. వాల్‌చంద్‌నగర్ 133-00. విమికో 146-00.

హైదరాబాద్ స్టాక్ మార్కెట్

హైదరాబాదు, జనవరి 9

హైదరాబాద్ స్టాక్ మార్కెట్‌లో ఈ వారం వ్యాపారం నేడు మందకొడి ధోరణిలో ప్రారంభమై ఏ కంపెనీల వాటాలలోనూ వేరాలుజరగలేదు అన్ని కంపెనీల వాటాలధరలు కూడాస్థిరంగా ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు (జనవరి 9)

ఆర్డినరి వాటాల జాబితా:-

చెక్ స్టయిల్స్: ఆజమ్‌జాహి మిల్స్ 41-00. డి. బి. ఆర్. 50-00; ఎమ్. ఎస్. కె. 1-00. సిరిసిల్క్ 6-37; ఉస్మాన్‌షాహి 25-00; సూర్యలక్ష్మి కాటన్ 100-00. మదనపల్లి స్పిన్నింగ్ 52-00 ఆంధ్రాకాటన్ 100-00 వెస్టర్న్ చెక్ స్టయిల్స్ 100-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ స్యూటికల్ 15-00. కెమికల్ పెర్టిలైజర్ 6-37 బయో కెమికల్ సింథెటిక్స్ 3-10 బోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12 హిందుస్తాన్ పోలిమర్స్ 00-00; పోలిమర్స్ కొంత భాగం చెల్లించినది. 75-00

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-90 సుగర్స్:- నిజామ్‌సుగర్ 46-00

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-20 మోటెడ్ ఇండియా 10-00 ఆంధ్రా ఫ్రాండ్ 10-00

మిశ్రమజాబితా:-సింగరేణి 6-40 వజీర్ సుల్తాన్ 24-75 తుంగభద్రా ఇండస్ట్రీస్ 14-25 కొలర్ ఫోర్ 5-78 అప్పర్ స్టార్ సిమెంట్ 32-00పోటరీసి 12.00; సదర్న్ సిమెంట్స్ 92-00 ఇండియన్ టెలిఫోనేటర్స్ 108-83 ఆటోఫిన్ లిమిటెడ్ 6 5-00 శ్రీ రామ్ రిఫ్రిజిరేషన్ 10-00; ఉషా పోర్ 5-00

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

చెక్ స్టయిల్స్:- సిర్ సిల్క్ 6 శాతం 125-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగు 9.5 శాతం 100-00. సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00. నిజయా స్పిన్నింగ్ 9 5శాతం 100-00 ఆంధ్రా కాటన్ 9.5 శాతం 100-00. మదనపల్లి స్పిన్నింగ్ 5 శాతం 10-00.

మిశ్రమ జాబితా:- నిజామ్ సుగర్ 8 శాతం 16-00. నిజామ్‌సుగర్ 4 శాతం 14-00. సిర్పూర్ పేపర్ 6 శాతం 15-00. వజీర్ సుల్తాన్ 7శాతం 78-00 వన్యమ్ సిమెంట్స్ 9.5 శాతం 92-55. ఆంధ్రాండ్రిఫా 9.5 శాతం 100-00. ఉషా ఫ్లోర్ 10 శాతం 50-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ 4 3/4 శాతం (1976) 88-00 4 1/4 శాతం 1970) 90-00 (1972) 88-00 4 శాతం (1967) (95-00) (1968) 94-00 (1969) 92-00 (1971) 86-00. 5 1/2 శాతం (1977) 98-00. (1978) 91-25. హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00. (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 93-00. 4 3/4 శాతం 1977) 88-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నగర మార్కెట్

హైదరాబాదు జనవరి 9

రెడీ ధరలు:-

ఆముదాలు 158-00.
ఆముదం 86-00.
వేరుసెనగ 165-00.
వేరుసెనగ మూసె 42-25.
వేరుసెనగ పిట్టు 46-00.

యూనిట్ ధర

బొంబాయి, జనవరి 9

రేపటి రోజున (9వ తేదీ) యూనిట్ ట్రస్టీ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపుధర 10-40 తిరిగి కొనుగోలు ధర 10-00.

కలకత్తాస్టాక్ మార్కెట్

కలకత్తా, జనవరి 9

ఆపరేటర్లు ఎవరూ ఆసక్తికనబరచకపోవడంతో నేడు కలకత్తా స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం మందకొడి ధోరణిలో సాగింది స్వల్పంగా జరిగిన వ్యాపారంలో షేర్ ధరల మార్పులు పరిమితంగా ఉండి ధోరణి నిరాసంగా ఉంది. ఒకనిష్పత్తినిమృతిశరణ గా స్టాక్ మార్కెట్ మామూలు సమయానికి ముందుగానే మూసివెయబడింది.

ముగింపు ధరలు (జనవరి 9)

క్లియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లాజనవరి వార 24-35; డన్‌లప్ రబ్బర్ 21-35 గెస్టీకీన్ విలియమ్స్ 17-05; హిందుస్తాన్ మోటార్స్ 17-16. కేశోరామ్ ఇండస్ట్రీస్ 22-10. ఇండియన్ అల్యూమినియమ్ 28-50; ఇండియన్ కాపర్ 2-71; ఇండియన్ ఐరన్స్29-92. టెల్కో. కాటన్ 6-62; రోహతాస్ ఇండస్ట్రీస్ 8-04.

వాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం (1966) 53-75; 4 1/4 శాతం (1973) 97-50; 4 1/2 శాతం (1971)99-45. 4 శాతం ఒరిస్సా (1968) 98-25 5 1/2శాతం మహారాష్ట్ర (1977) 97-62. 5 1/2 శాతం (1991) 99-15.

కాటన్స్:-భాస్కర్ 9-00. జేరియా 19-25. దన్‌కార్ 22-50 ఎల్లిన్ 17-50.

జూట్స్:- వెస్టరన్ బెంగాల్ 6-19.

జనపనార:- కిన్నిసన్ 68-50. న్యూ సెంచుటల్ 6-37.

మైనింగ్స్:- మెటల్ కార్పొరేషన్ 6-72.

సిమెంట్స్:- సోన్ వ్యాలీ 3-22, 8-22.

కెమికల్స్:- అల్కాలీ 29-56, భారత్‌స్టార్చ్ 12-25. కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ 37-87.

ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 24-56. ఇంజనీరింగ్ కంపెనీలు:- బినానీ మెటల్ 9-12; జయ్ 9-81; ఎలెక్ట్రో స్టీల్ 9-50; జైప్రకాశ్ వేట్ 17-31; స్టాంకీ స్టీల్స్ 8-37; వెల్మన్ ఇన్ క్యాండిసెంట్ 13-12.

మిశ్రమ జాబితా:- అల్యూమినియమ్ కార్పొరేషన్ 11-00; ఆంగెలో బ్రదర్స్ 15-50; పసియాటిక్ ఆక్సిజన్ 6-00; అసోసియేటెడ్ క్యాబుల్స్20-75; బ్రిటానియా బిస్కట్ 37-00; గుడ్ ఇయర్ 24-50; గ్వాలియర్ రేయాన్స్ 29-12; హిందుస్తాన్ లీవర్ 19-50; హిందుస్తాన్ అలూమినియం 24-37. ఇండియా కార్డ్స్ 16-75. ఇంపీరియల్ టొబాకో 9-12 జాలెక్ రైస్ 6-72 జె. కె. సింథెటిక్స్ 12-00 జార్డన్ 70-00. నేషనల్ రబ్బర్ 8-62. మెటల్ బాక్సీ బ్యూటర్ 7-25. మోహన్ మీకిన్ బ్రెవరీస్ 14-31 నేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్స్ 52-44 ఎన్. ఎస్. డబ్లు 14-56 పావాలెస్ 12-25. స్టువార్ట్స్ అండ్ లాయిడ్స్ 17-75 యూనిఎర్సల్ కేబుల్ 16-37 యునైటెడ్ ఎలెక్ట్రిక్ 7-56. యూనియన్ కార్బైడ్ 33—25. ఉషా మార్టిన్ 13-44.

పేపర్ మిల్స్:- బల్లార్ పూర్ 14-44. స్టాక్ పోర్డస్ 10-53; నేషనల్ 5-62; సిర్పూర్ 11-62; టిటాఘడ్ 9-44. విప్పింగ్ ఇండియా స్టీమ్‌షిప్ 7-50.

సుగర్స్:- రామ్‌నగర్ కేన్ 11-25; శ్రీ హనుమాన్ 10-25.

టీ:- రాజ్‌ఘడ్ 12-31; సింగ్లమ్ 3-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- లారెన్స్ జనపనార (7 శాతం) 80-00 హిందుస్తాన్ అల్యూమినియమ్ (9 శాతం) 98-00 స్టార్ పేపర్ మిల్స్ (మూడవ కన్వర్టిబుల్ ప్రిఫరెన్స్) 85-00.

సూనెగింజల ధరలు

బొంబాయి, జనవరి 9

ఆముదాలు (ఏప్రిల్) ప్రారంభధర 141-75 కనిష్ఠ ధర 141-25 గరిష్ఠ ధర 142-25 ముగింపు ధర 141-75.

వేరుసెనగ రెడీ 102-00

వేరుసెనగమూసె రెడీ 42-80.

అవిసెలు (ఏప్రిల్) 162-75.

బొంబాయి మార్కెట్

సోమవారం, 9-1-1967

వెండిరెడీ	361-00
లవంగాలు	290-00
మిరియాలు	211-00
పాదరసము	7600-00
పుదీన	124-00
కర్పూరం	25-00

సూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	102-00
నిజాం	103-00
బోరమాండల్ రెడీ	106-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడీ	93-00
అవిసెమూసె రెడీ	42-75
ఆముదాలు (మద్రాసీ)	74-50
ఆముదాలు పెద్దవి	78-50
వేరుసెనగ మూసె	42-80
కొబ్బరిమూసె రెడీ	47-00

18 రూపాయలకే వులన్ బ్లాంకెట్

హైదరాబాద్, జనవరి 9 (పి యన్. యస్)

సంక్రాంతి సందర్భంగా వివిధ వస్తువులను తక్కువ ధరలకు విక్రయించడానికి "కల్పలత" సూపర్ బజారులో ఏర్పాటు చేస్తున్నారు

వులెన్ బ్లాంకెట్‌ను 18 రూపాయలకే విక్రయించడానికి రమ్మన్ పండుగ సందర్భంగా ముస్లిములకు అవసరమైన ఖర్జూరపండ్లు బాదామ్ పండు ద్రాక్ష పాలపొడి విక్రయించడానికి కూడా ఏర్పాట్లుచేసారు.

బొంబాయిమిల్లు యజమానుల సంఘం

బొంబాయి జనవరి 9 (పి టి ఐ)

శ్రీరామకృష్ణ ఆర్. రుయా బొంబాయిమిల్లు యజమానుల సంఘ అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు. ఆయన 1963 సెప్టెంబరునుండి ఈపదవిని నిర్వహిస్తున్నారు. శ్రీ రుయా పెక్కు మిలులు ఇతర పారిశ్రామిక సంస్థలకు డైరెక్టరుగా ఉన్నారు.

సమష్టి దృక్పథం లేని ఐక్య సంఘటనలవల్ల ప్రయోజనం శూన్యం

ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు యస్. జి. గోరే విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 9 (యు ఎన్ ఐ)

దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నిటిలో ప్రజాసోషలిస్టుపార్టీ ఒకటే ఏ ఐక్యసంఘటనలో చేరకుండా ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తున్నది "దీర్ఘకాలికదృష్టితో మేము ఈవిధానాన్ని అవలంబిస్తున్నాము" పి యస్ పి అధ్యక్షుడు శ్రీ యస్. జి గోరే నేడు యు యన్ ఐ విలేకరితో అన్నారు.

కాంగ్రెస్ స్వయంగా ఒక ఐక్య సంఘటన అని రాజకీయాలు తోచని. దారి తెలియని వారంతా ఈ సంస్థలో చేరారని కేవలం అధికార పార్టీని వోడించాలన్న లక్ష్యంతప్ప ఎట్టి సమష్టి దృక్పథం ఆశయంలేని ప్రతిపక్షపార్టీలన్నీ ముక్కా కట్టడంవల్ల మరోరకం ఐక్య సంఘటన మాత్రమే నెలకొంటుందని అంతకుమించి జరిగేదేమీ లేదని ఇందువల్ల నిర్దిష్టమైన లక్ష్యాలు విధానంగల ప్రభుత్వం ఏర్పడలేదని శ్రీ యస్. జి. గోరే అన్నారు.

ఇంత మాత్రాన పి.యస్.పి ఇతర ప్రతిపక్షాలతో ఎన్నికల సర్దుబాటు చేసుకోబోదని భావించరాదని అధికార పార్టీని వోడించడానికి విలుగా ఇతర ప్రతిపక్షాలతో ఐకముఖ పోటీలను నివారించడానికై ఎన్నికల సర్దుబాటు చేసుకోవడానికై పి.యస్.పి ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

లోక్‌సభ నియోజక వర్గాలనుండి వివిధ రాష్ట్రాలలో శాసనసభ నియోజక వర్గాలనుండి పోటీ చేయడానికి పి.యస్.పి కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసిన అభ్యర్థుల పాలుగవజాబితా నేడు ప్రకటించారు.

చైనా అంతర్యుద్ధం

(1వ పేజీ తరువాయి)

మంది సీనియర్ అధికారులు ఆయనపట్ల విధేయతగలిగివారని ఆరోపిస్తున్నారనీ పట్టిన వారిలనుపట్టి "పార్టీ వ్యతిరేక పోకడలస్తు వ్యతిరేక బూర్జువా"లను అంతమొందించడానికి ప్రజలను ఉసికొల్పి భారీచర్యలు తీసుకోవడంలోనూ మావో తెస్తున్న వ్యయాత్మాలకు తీవ్రమైన అవాంతరాలు ఎదురైనాయని చైనా పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

రెడ్‌గార్డుల ఉద్యమంవల్ల ప్రజాజీవనం తగ్గిపోతున్నదనీ. మావో అయన అనుచరులు అనుసరిస్తున్న ప్రమాదకరమైన విధానాలవల్ల వారు ఒంటరవుతారు. ఏకాకులుగా మిగిలిపోతున్నారనీ అక్కడి విదేశాంగశాఖ అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ విశ్వాసం దినదినం బలపడుతున్నది.

పెకింగ్‌లోని గోడపత్రికలు ప్రకటిస్తున్న వార్తలనుబట్టి రెడ్‌గార్డులకు, సాంస్కృతిక విప్లవానికి వ్యతిరేకులైన వారు హాన్‌కింగ్‌లో హింసాకాండకు పూనుకోవడంవల్ల 40మంది మరణించారనీ, 500 మంది తీవ్రంగా గాయపడ్డారనీ ఆరువేల మంది "అరెస్టు" అయినారనీ తెలిసింది.

పెకింగ్‌లో లక్ష మంది రెడ్‌గార్డుల ప్రదర్శనలు

అధ్యక్షుడు లీపావ్ చీ పార్టీ ప్రధాన కార్యదర్శి తెంగ్ సియావ్ పింగ్, పార్టీ ప్రచారశాఖ అధిపతికి వ్యతిరేకంగా నిన్న పెకింగ్‌లో లక్షమంది రెడ్‌గార్డులు ప్రదర్శనలు జరిపారని పెకింగ్‌లోని జపాన్ విలేకరులు వ్రాస్తున్నారు.

అంతకు ముందు యుగోస్లావియా పత్రికా విలేఖరులు పంపిన సూచనలలో తెంగ్‌లను రెడ్‌గార్డులు బయటికి లాగవచ్చునని. లేదా అరెస్టు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామ ఉద్యమంలో విరిద్దరినితొలగించడానికై మావో సేటుంగ్ ఆయన సహచరులు విశేష ప్రయత్నం చేస్తున్నారు.

మావోను బలపరచడానికి కొత్త సంస్థ

పెకింగ్‌లో మావో సేటుంగ్ స్థానాన్ని సుస్థిరంచేసే ఉద్దేశంతో. "విప్లవోద్యమ కార్మికుల మహా సైన్యం" అనే పేరుతో మావో అనుకూల సంస్థను కొత్తగాస్థాపించినట్లు పెకింగ్‌లో ఒక ప్రకటన వెలువడింది.

నేపాల్ పరాజయాల అసలు కారణాలు

"చెప్పనికథ" అనే గ్రంథంలో మాజీ సేనాని జనరల్ కౌల్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 9 (యు.ఎన్.ఐ

1962 లో నేపాల్‌పై చైనా దండయాత్ర జరిపినప్పుడు ఆ మండలం సేనానిగా ఉన్న జనరల్ కౌల్ "చెప్పనికథ" అనే పేరిట వ్రాసిన ఒక పుస్తకంలో ఆనాటి మనయుద్ధ సన్నద్ధత ప్రభుత్వ విధానాలు. మన ఓటమిమీద వారణాల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బయటపెట్టారు.

బ్రిటిష్ వారని అహింసాయుతంగా దేశంనుండి బహిష్కరించగలిగిన మనం సాయుధదళాలపై పెద్దగా సొమ్ము ఖర్చుచేయడం వ్యర్థమని మన నాయకులు దాదాపుఅందరూ భావిస్తూ ఉండేవారని. అందుచేత సైన్యం పదడిగినా దాన్ని ఒక అనవసర విలాసంగాభావిస్తూ వచ్చారని అన్నారు.

1958 లోనే చైనా సరిహద్దులలో సైన్యాన్ని సమీకరించినట్టు తెలిసినప్పటికీ. మనవారు ఎటువంటి సన్నాహాలూ చేయలేదని ఆయన అన్నారు.

అప్పుడు ప్రభుత్వం ముందు ఎన్నో క్లిష్టమైన సమస్యలు ఉన్నాయి వాటిని క్రమంగా పరిష్కరించగల స్తోమతు నాయకులకు లేదు. ఎప్పటికప్పుడుపరిస్థితిని దాటవేస్తూవచ్చారు. పదిముందు పదివెనుక అనే చిరకుణు లేదు. దౌత్య, అర్థిక రక్షణ, ద్రవ్యవ్యవహారాలమధ్య సమన్వయం అంతకన్నా లేదు.

నెహ్రూకుటుంబాని, ఆయన మంత్రులలో ఎవరికీ కాని, రక్షణవిషయంలో సమగ్రమైన విధానమే లేకుండేది మనకు ఎవరితో డెడిసే అవకాశాలున్నాయి వారిశక్తి ఎంత మన శక్తి ఎంత అనేది వారు ఎన్నడూ ఆలోచించలేదు. అసలు యుద్ధక్రియలు క్రమ్ముకున్న తర్వాతకూడా ప్రభుత్వ యంత్రాంగానికి దీమ కుట్టినట్టయినా కనిపించలేదు. దిన్ని గురించి వారు ఆలోచించనూ లేదు.

అర్థికశాఖవారు ఎప్పుడూ వెంటుకలకు నారలుతియ్యా కూర్చునేవారు అర్థం లేని హాదోషబాధాలనులేవదీసి ఫైళ్ళను పెంచేవారు. నైపుణ్యం లేకున్నా నిపుణులైనట్టుగా నటించేవారు దీనికంతకు ఉదాహరణమనకున్న శాలదోషం పట్టిపోయిన 808 రైఫిళ్ళకు బదులు ఆటోమేటిక్ రైఫిళ్ళను సమకూర్చుకోవాలన్న ప్రతిపాదనను సుదీర్ఘ వాదోపవాదాల అనంతరం అర్థికశాఖ తిరస్కరించేసింది దీనికి ఒక కారణం. వ్యక్తిగత వైషమ్యాలు. మొరార్జీకి, మీనన్‌కు పడేదికాదు. కనుక ఎన్నో ముఖ్యమైన ప్రతిపాదనలను అర్థికశాఖ తిరస్కరించేసింది. అందుచేత నేపాల్ పరాజయాలకు అర్థికశాఖకూడా బాధ్యత వహించక తప్పదు.

రైఫిల్ ఫ్యాక్టరీకి కోటిరూపాయలు మంజూరు చేయాలని మీనన్ కోరినప్పుడు మొరార్జీ నిరాకరించారు అదే 1962 తర్వాత చవాన్ రెండు ఫ్యాక్టరీలకోసం రెండుకోటు కావాలని కోరినప్పుడు మొరార్జీ వెంటనే మంజూరు చేశారు

సైన్యానికి మంచి ఆయుధాలు పరికరాలు అవసరమన్న విషయం ఎన్నిసార్లు చెప్పినా జవహర్ లాల్ నెహ్రూ పట్టించుకోలేదు. ఈ విషయంలో మీనన్ అభిప్రాయాలే నెహ్రూఅభిప్రాయాలు. నెహ్రూ అభిప్రాయాలే మీనన్ అభిప్రాయాలు

చైనాలో ఆహార కొరత వరదలో నియంతృత్వం పట్ల ప్రజల విసుగుదల కారణంగా చైనా మనపై యుద్ధానికి దిగలేదని నెహ్రూ విశ్వసించేవారు. నెహ్రూతోపాటు ఆయన మంత్రివర్గ సహచరులు కూడా అలాగే నమ్మేవారు అందుకే సైనిక కార్యాలయం అంచనాలను తప్పుడు అంచనాలని త్రోసిపారేశారు.

1962 సెప్టెంబర్ 15వ తేదీవాడు చైనాదాడి గురించి శ్రీ మీనన్ గదిలో సమావేశం జరిగినది చైనా సేనలను ఖాగ్‌లా గట్టువద్ద నిలవేయాలని పిలైతే వాద్రో లా. యామ్‌లాలలో చౌకీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 18 నాడు రక్షణా మంత్రి అర్థికమంత్రి ప్రధానమంత్రి వేర్వేరు పనులపై విదేశాలకు వెళ్ళిపోయారు. ఢిల్లీలో ఒక ప్రభుత్వాధికారి పత్రికా విలేకరుల గోష్ఠి ఏర్పాటు చేసి నేపాను.డి చైనా సేనలను తరిమివేయాలని సైన్యాన్ని ఆదేశించినట్టు ప్రకటించారు. తర్వాత నెహ్రూ అటువంటి ప్రకటన చేశారు. కదిలే పేపలం ప్రజలను మభ్యపెట్టడానికేనా?

సెప్టెంబర్ 22నాడుప్రభుత్వం సమావేశం జరిపి ధోలా ప్రాంతంనుండి చైనాని నికులను తొలగించడంతప్ప మరో సూర్యం లేదన్ని పాలసీ నిర్ణయం తీసుకొన్నది.

అప్పుడు పాయుడమాల ప్రధానాధికారిగా ఉన్న జనరల్ పి.ఎన్. థాపర్ ఈ చర్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చెబుతూ ప్రభుత్వం ఉత్తర్వును లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరారు.

సెప్టెంబర్ 30నాడు మీనన్ ఈ విషయాన్ని గురించి చెబుతూశీతాకాలంలో చైనీయులు నేపాల్లో స్థిరపడిపోకముందే వారిపై దెబ్బతియాలన్నది ప్రభుత్వ పాలసీ అని చెప్పారు. అంటే మనకుతగినబలం ఉన్నదని ఆయన రుజువు పరచదలభారా లేక కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే అలా అన్నారా? లేక ఇది దుందుడుకు చర్యా?

అక్టోబర్ 2వ తేదీవాడు జనరల్ థాపర్ శ్రీ నెహ్రూను కలుసుకుని చైనాపై మరుచర్య గైకొనడం ఇదే ప్రథమమని తీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించగలవని హెచ్చరిక చేశారు. కానిచైనామనపై గట్టిచర్య తీసుకోదనే ఆశాడు కూడా నెహ్రూగట్టిగా నమ్మకం ప్రకటించారు

చైనాతోస్నేహంగా సమస్యలుపరిష్కరించుకోవాలని ప్రయత్నించి విఫలమైనామునగనక పరిణామాలతో నిమిత్తంలేకుండా చైనావారని తొలగించడానికి యత్నించాలని నెహ్రూఅన్నారు అలాచేస్తే మనమెడుకైనా వెనకాడనున్న నిజాన్ని గురించి చైనీయులు వెనక్కితగ్గుతారని ఆయనఅనుకున్నారు.

అలా చేయకపోతే మనం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతామని అన్నారు. దీనికి విదేశాంగశాఖ ఇతర్రాజకీయ పరిణామాలతో నెహ్రూకు సరియైన సమాచారంసలహా ఇవ్వకపోవడమే కారణం

అంజలి
అశోక్ థియేటర్ సికింద్రాబాద్
ఫోన్. 74215
రోజు ఉదయం 11-30 రు. ప్రత్యేక ఆట
శాంత
ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి
కృష్ణకుమారి
రేట్లు: రు.0-50, 1-00, 1-40, 1-80

రు. 10/- తేరేడిదా
ట్రాన్సిస్టర్ సెట్టులో పనిచేసే ఫ్రీక్వెన్సీ ట్రాన్సిస్టర్లు మా అపూర్వమైన సిరీస్ లో రు. 10/-కి మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ... సంగీతం ... మధురమైన ... సారమయ్యే ... సంగీతం ... మొదట ... పని ... చ్చును. ... తో ... ట్రాన్సిస్టర్ ... ఆమోదం కానివడంలో ధర వాపసు ఇవ్వబడును.
AMERICAN TRADING AGENCY, DURGIANA (R-2) AMRITSAR.

నేడే చూడండి!!
ఏ.వి.ఎమ్ ప్రొడక్షన్
లేత మనసులు
తిరుపతి: కృష్ణ సంజు
దీపక్ - హైదరాబాద్
2-00, 5-45, 9-30
అలంకార్ - సికింద్రాబాద్
2-30, 6-00, 9-30
శ్రీనివాస్ వరంగల్ | ప్రభాత్ ఖమ్మంమెట్టు
అశోక్ విజయవాడ | రోజ్ కరీంనగర్

శాస్త్ర, సాంకేతిక విద్యా విస్తరణకు అమెరికా నుండి 9 కోట్ల రుణం

న్యూఢిల్లీ, జనవరి 9 (పి. టి. ఐ)

దేశంలో శాస్త్ర, సాంకేతిక విద్యా విస్తరణకు అమెరికా పౌరిపారిగా తొమ్మిదికోట్ల రూపాయల రుణాన్ని ఇస్తున్నది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నుకలుసుకున్న తర్వాత అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఈ ప్రకటన చేశారు.

ఇటీవలనే అమెరికా మన దేశంలో విద్యావివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చిన సహాయమంతా గ్రాంట్ల రూపంలోనే ఉండేది. ఈ సారి రుణంఇచ్చినది. ఈ రుణ మొత్తంలో శాస్త్ర, సాంకేతిక, ప్రయోగశాల పరికరాలు పుస్తకాలు సాంకేతిక పత్రికలు, శోధనాపరికరాలు కొంటారు.

ఈ రుణం కోసం గడచిన రెండేళ్ళుగా సంప్రదింపులు జరుగుతున్నాయి. నేడు ఆకస్మికంగా ఈ ప్రకటన జరిగినది.

తుంగభద్ర కాలువకు ప్రారంభోత్సవం

(1వ పేజీ తరువాయి)

నిర్మించారని అన్నారు.

బళ్ళారిలో సభ

కాలువ ప్రారంభోత్సవానికి ముందు శ్రీమతిఇందిరాగాంధీబళ్ళారిలోబహిరంగ సభలో ప్రసంగించారు. ప్రధాని ఒక ప్రత్యేక ప్రెయిన్‌లో శ్రీ-గుళూరునుండి బళ్ళారి చేరుకున్నారు.

కాలువ రెండుదశలుపూర్తయ్యాక బళ్ళారిజిల్లాలో తుంగభద్రనీరు 1385 క్యూసెక్కుల వరకు ఉపయోగపడుతుంది.

కడప, అనంతపురం జిల్లాలలో 2735 క్యూసెక్కుల నీరు వినియోగమవుతుంది

రాయలసీమలోని రెండున్నర లక్షల ఎకరాలభూమికి ఈ కాలువద్వారా నీరు సరఫరా అవుతుంది

మైసూరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి తుంగభద్ర ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి.

కాలువ గమ్యం

25 మైళ్ళ కాలువలో మొదటి పదహారు మైళ్ళ ప్రాంతం కఠినశిలామయమైనది

25 నుండి 28వ మైలు వరకు కాలువ సొరంగ మార్గంగా ఉంటుంది.

కాలువ చిన్న హగరి పెద్ద హగరి నదులను దాట వలసిన చోట రెగ్యులేటర్లను నిర్మించారు 89వ మైలు వద్ద ఈ కాలువ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రవేశిస్తుంది చారోజ్ పర్వతంవద్ద సొరంగంగుండా ప్రవహిస్తుంది.

తిరిగి పెనకచెర్ల వద్ద రెండు కాలువలుగా చీలి అనంతపురంజిల్లాలోని ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తుంది.

గోవధ నిషేధంపై ఆర్డినెన్స్ అసాధ్యం

(1వ పేజీ తరువాయి)

సూత్రాలలాగే దీనినికూడా న్యాయస్థానాలద్వారా అమలు జరిపించడానికి నీలులేదని. ఈ విషయంపై ప్రభుత్వ విధానాన్ని పదేపదేవివరిస్తూ వస్తున్నామనీ, దీనిని అమలుపరచడానికై నిరంతరంగా ప్రయత్నం జరుగుతూనే ఉన్నదనీ ఆయన చెప్పారు. ఈ ప్రయత్నాలకనుగుణంగానే గోవధను నిషేధించడానికి కేంద్రప్రభుత్వం సూత్రపాయంగా అంగీకరించిందనీ, కేంద్ర పాలితప్రాంతాలలో దీనిని ఇదివరకే అమలుచేశామనీ ఆయన వివరించారు.

ఢిల్లీ, దాద్రా-నగర్ హవేలీలలో గోవధను సంపూర్ణంగా నిషేధించాము. రాష్ట్రప్రభుత్వాలు కూడా ఇలాగే చేయాలని నచ్చజెబుతున్నాము. గోవధను పూర్తిగానో పాక్షికంగానో నిషేధిస్తూ కేరళ నాగాలాండ్రాష్ట్రాలు మినహా తక్కిన రాష్ట్రాలన్నీ ఇదివరకే శాసనాలు చేశాయి. బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర (విదర్భ ప్రాంతంలో) మైసూరు, ఒరిస్సా, పంజాబ్ (పునర్విభజనకు పూర్వం), రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలు గోవధను సంపూర్ణంగా నిషేధించాయి

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంతం) అస్సాం మద్రాస్ మహారాష్ట్ర (పూర్వపు బొంబాయిప్రాంతం), పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు గోవధను పాక్షికంగా నిషేధించాయి.

నగరంలో నేడు

సాయంత్రం 7 గంటలకు ఎగ్జిబిషన్ క్లబ్‌లో కవి సమ్మేళనం జరుగుతుంది. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు.

శంకరాచార్యకు డాక్టర్ల సలహా

(1వ పేజీ తరువాయి)

దెబ్బతిన వచ్చును" అని హెచ్చరించారు.

జగద్గురువు నిరాహార దీక్షను నిరసించ లేకపోతే, అయన పవిత్రమైన శారీరక శ్రమకు పూనుకోవద్దనీ సాధ్యమైనంత వరకు మౌనం పాటించాలనీ, గంగాజలాన్ని అధిక పరిమాణంలో, రోజుకు ఒకటిన్నర లీటర్ల నీరు త్రాగుతిను కొంచాలని సలహా ఇస్తున్నామని కూడా ఈ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

శ్రీ శంకరాచార్య "చరణామృతం" రూపంలో కోకుకు పది పౌన్సుల గంగాజలం మాత్రమే త్రాగుతున్నారు.

నవంబర్ 20వ తేదీన జగద్గురువు నిరాహారదీక్ష ప్రారంభించినప్పటినుండి 38 6 పౌన్సులకు తగ్గుతూ వస్తూనే ఉన్నాయి. అయన అత్యంత నీరసంగాఉన్న లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాని అయన మానసికస్థితి మాత్రం నిర్దుష్టంగానే ఉంటున్నది.

ద్వారక పీఠాధిపతి విజ్ఞప్తి

పలువురు జాతీయనాయకులు, రాజకీయవేత్తలు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని పూరీ శంకరాచార్య ప్రభుదత్త బ్రహ్మచారి ప్రభృతులు దీక్షా విరమణచేయాలని ద్వారకాపీఠం శంకరాచార్య విజ్ఞప్తిచేశారు.

అహమదాబాద్‌లోని మణినగర్‌లో నిన్న జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "మఠాధిపతులు దీక్షా విరమణ చేయవలసిన తరుణం ఆసన్నమైంది. జాతీయనాయకులు, రాజకీయ వేత్తల విజ్ఞప్తులను వారు మన్నించాలి. గోవధ నిషేధోద్యమ పావిత్యతకూ, ప్రజలలో ధర్మచింతనోద్దీపనకూ వారి సేవలు ఎంతో అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో వారుదీక్షలు కొనసాగించడం తద్వారా ప్రాణాలను కోల్పోవడం దేశానికీ, హిందూ మతానికీ అత్యంత హానికరం. ఈశ్వరుడు ప్రభుత్వానికి వివేకోదయం కలిగించుగాక

"కేంద్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చెయాలి"

జగద్గురు శంకరాచార్య, ప్రభుదత్త బ్రహ్మచారి ప్రభృతుల అమూల్య ప్రాణాలను రక్షించడానికై కేంద్రంలోని కాంగ్రెస్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని ఎస్. ఎస్. పి నాయకుడు శ్రీ రాజనారాయణ్ సింగ్ నేడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు విజ్ఞప్తిచేశారు

1969 సంవత్సరంనుండి ప్రీయూనివర్సిటీ కోర్సు రద్దు

హైదరాబాద్, జనవరి 9 (యుయన్ఐ)

1969-70 విద్యా సంవత్సరం నుండి ప్రీ యూనివర్సిటీ కోర్సు (పి.యు.సి)ను రద్దుచేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది

పదవతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు జూనియర్ కాలేజీలో రెండేళ్ళ కోర్సును పూర్తిచేసిన తరువాతగాని 11 వ తరగతి 12 వ తరగతులలో ఉత్తీర్ణులయిన తరువాతగానీ వారికి డిగ్రీ కాలేజీలో ప్రవేశం లభిస్తుంది.

అధికార పతినిధులకరు నేడు ఇక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో పై విషయం వెల్లడించారు

కేంద్ర విద్యాకమిషన్ సిఫారసుల మేరకు రాష్ట్రప్రభుత్వం పై విధంగా నిర్ణయి చినదని విద్యాప్రమాణాల అభివృద్ధికై ప్రభుత్వం ఈ చర్యకైకొన్నదని అయన చెప్పారు

ప్రైవేటు పరీక్షార్థులు నిర్వహించడానికై రాష్ట్రప్రభుత్వంలో చట్టబద్ధమైన వాయ్యర్ సెక్రటరీబోర్డును నెలకొల్పనున్నదని అయన చెప్పారు.

ప్రస్తుతం డిగ్రీ పదవతరగతిలో ఉన్న విద్యార్థులు ప్రీ యూనివర్సిటీ కోర్సు చదువవచ్చునని అయన తెలియజేశారు.

coal—cloth
పండుగకు పసందైన విందు
క్యాపిటల్ పిక్సలు, క్యాపిటల్, క్యాపిటల్ ఎక్సలర్ ఫాబ్రిక్స్, ట్రెడ్ మెడిలియన్, సింథెటిక్ ఫుల్‌వాయిల్, ఆర్గంపాయిల్ ప్రింట్లు, బాగ్‌క్లాత్, జర్కిన్, క్లాంతెట్లు
4-1-651, ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ 46852

బాంగిల్ పండుగకు కొత్త సరుకులు
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
సుల్తాన్ బజార్, హైద్రాబాద్. ఫోన్: 41907

హిందుస్థాన్ కేబుల్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
టెలికమ్యూనికేషన్ కేబుల్సును తయారుచేయడానికి
రెండవ యూనిట్‌కు
హైదరాబాదులో
శంఖుస్థాపన జరుగుతుందని సగర్వంగా ప్రకటిస్తున్నారు
కేంద్ర పరిశ్రమల మంత్రి
శ్రీ డి. సంజీవయ్య
1967 జనవరి 10వ తేదీన శంఖుస్థాపన జరుపుతారు

ప్రతిపార్టీ మంచిచెడ్డలను పరిశీలించి వోటు ఇవ్వాలని మొరార్జీ సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 9

నగరంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ప్రారంభోత్సవంచేస్తూ జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆదరాభిమానాలను పొందగలరన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

ఓటుహక్కును సద్వినియోగం చేయవలసిందని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేసారు ఎన్నికలలో పాల్గొనే ప్రతి రాజకీయ పార్టీ గుణదోషాలను నిశితంగా పరిశీలించాలని శ్రీ దేశాయ్ ఓటర్లను కోరారు. ప్రజాస్వామికంలో పార్టీ విధానం ప్రాముఖ్యాన్ని వివరించి ప్రజాస్వామిక దేశంలో పార్టీలే సమాజానికి సేవచేయగలవని ఆయన అన్నారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థులనే బలపర్చవలసిందనీ, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఓట్లుయిచ్చి వారిని బలపరచవద్దని శ్రీ మొరార్జీ ఓటర్లకు సూచించారు. ఓటరు శాసనసభకో లేక లోక్‌సభకు అభ్యర్థులను ఎన్నుకొనే సమయంలో రాజకీయ పార్టీలదృష్టితోనే వారిని బలపర్చాలనీ అన్నారు. వ్యక్తిగతవైషమ్యాలవల్ల ప్రయోజనమేమీ ఉండదనీ. అయితే పార్టీ విధానం మనుగడ ప్రజాస్వామ్య విజయంపై అధారపడి ఉన్నదని శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

ప్రతిపక్షాల నాయకులు అవలంభించిన వైఖరిని ఆయన ప్రస్తావించి కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించడమే లక్ష్యంగా పెట్టుకొని వారు కృషి చేస్తున్నారనీ, ఈ లక్ష్యాన్ని సాధించిన తర్వాత తాము ఏమి చేయాలో వారికి తెలియదని అన్నారు.

చరిత్ర కీర్తి ప్రతిష్ఠలు అర్జించిన కాంగ్రెస్ సంస్థ దేశానికీ, ప్రజలకు ఆశించినంతగా మంచిని చేకూర్చలేదని లోప భూయిష్టమైదని విమర్శించే వారికి కాంగ్రెస్ ప్రతిపక్షాలు దేశానికి ప్రజలకు చేసిన సేవ సమీటన్నదీ వాటి పుట్టు పూర్వోత్తరాలను పరిశీలించాలని కోరుతున్నానన్నారు. పొరబాట్లు లేని రాజకీయ పార్టీ అనేది దేశంలో ఉన్నదా అని శ్రీ మొరార్జీ ప్రశ్నించారు ప్రతిపక్షాల నాయకులు తాము అవినీతి నిర్మూలనకు చేసిన కృషిని వివరించాలని వారిని కోరుతున్నానన్నారాయన

పరిపాలనా సంస్కరణల కమిటీ చేసిన సిఫార్సులను శ్రీ మొరార్జీ దేశాయ్ వివరించారు. వాటిని ఆమోదించవలసిందిగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ రావలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేసారు ఎన్నికల తర్వాత మీరుప్రధాని పదవిని స్వీకరించినమీదట ఆంధ్ర ప్రదేశులో ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేస్తారా అని సభికులలో ఒకరు అడిగిన ప్రశ్నకు శ్రీ మొరార్జీ జవాబు చెబుతూ తాను అలాంటి హామీ ఇవ్వడం జరిగితే ప్రధానిగాడండ తగను అని అయనఅన్నారు దేశానికి ఉక్కు ఎంతో అవసరమై ఉన్నదన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే విషయాన్ని కేంద్రం జాతీయ దృష్టితో పరిశీలిస్తుందని శ్రీ మొరార్జీ చెప్పారు.

అంతకుముందు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ శ్రీ మొరార్జీదేశాయ్‌కి స్వాగతం చెప్పి ఆయనకు హైదరాబాదు నగరం నుండి అసెంబ్లీ, పార్లమెంటుస్థానాలకు పోటీ చేయు పార్టీ అభ్యర్థులను పరిచయం చేసారు.

నేడు గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో శ్రీ మొరార్జీ దేశాయ్ సభాపతిలో ఉపన్యసించాలన్న సమస్య ఎదురైనది. అయినప్పటికీ ఆయన హిందీలోనే ప్రసంగిస్తూ భాషాసమస్యను ప్రస్తావించి దేశ ప్రజలలో నూటికి 98 మందికి ఆంగ్ల భాషగురించి తెలియదని అన్నారు. తమ ఆంగ్ల భాషలో ఉపన్యసించాలని సభ్యులు తెలిపిన కోర్కెను పేర్కొని భారతీయులమైన మనము ఇంగ్లీషు వారిని అనుకరించి దేశాన్ని ఇంగ్లాండ్ గామలచరాదని అన్నారు. ఈ సందర్భంలో ఆయన తాంజనీకా దేశము తాంజనీకా దేశస్థుల భాషను ప్రస్తావించి వారి భాష ఇంకా అభివృద్ధిచెందుతున్నదనీ, వారు ఆంగ్లభాషను అధికార వ్యవహారాలకు మాత్రం వినియోగిస్తున్నారన్నారు. ఇంగ్లీషుకన్నా గుజరాతీ మరాఠీ హిందీ భాషలగురించి తనకు ఎక్కువగా తెలుసునని ఆయన పేర్కొన్నారు.

తర్వాత ఆయన కొన్ని ప్రశ్నలకు ఆంగ్లభాషలో జవాబులు చెప్పారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
మనుషులుమమతలు
(వయోజనులకు మాత్రమే)
నిర్మాత: ఎ. వి. సుబ్బారావు దర్శకత్వం. ప్రత్యగాత్మ
వాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, జయలలిత సుమ్మడి
బసంత్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 —నవయుగ

జంటనగర వాసులకు!
16-1-67 (సోమవారం)న మా వీడ్కోలు ప్రదర్శన
తప్పక రండి! తప్పక రండి!!
త్వరగా మీ సీటును ముందుగా బుక్ చేసుకోండి
నేషనల్ సర్కస్
నగరంలో వున్న ఉత్తమ వినోదాత్మక ప్రదర్శన
పెరేడ్ గ్రౌండ్‌లో
సికిందరాబాదు
ఫోన్: 76016



ముఖ్య ప్రకటన:
రజనులకోరికపై బుధ, గురు, శుక్ర, శని, ఆదివారాలలో రోజుకు ఆటలు: (11, 12, 13, 14, 15 తేదీలు) 3-00, 6-30, 9-30
రోజు 3 ఆటలు: 6-30, 9-30
అడ్వాన్స్ బుకింగు కౌంటరు, రిజర్వుడు. మొదటి తరగతులకు అడ్వాన్సుగా పగలు 9 నుంచి 12 గంటల మధ్య గలదు.
కౌంటరులో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి.

గురువారం 12-1-67 న ఉదయం 11 గంటలకు విడుదల
ఏ.వి.యుమ్ పూడక్షన్స్
భక్త ప్రహ్లాద
ఈస్ట్‌మన్ కలరు
దర్శకత్వం: చిత్రపు నారాయణ మూర్తి B.A.,
సంగీతం: రాజేశ్వరరావు
నవయుగ

బసంత్ - హైదరాబాద్ అలంకార్ - సికిందరాబాద్ శ్రీనివాస్ - వరంగల్
గురువారం 12 నుంచి ఆదివారం 15 వ తేదివరకు రోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30
అడ్వాన్స్ బుకింగు ఆటల సమయాలలో రెండు థియేటర్లలో గలదు.